


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 06-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 179 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# మీ కడప బిడ్డగా..



- ప్రజలు అండతో గెలుస్తా..
- బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్‌ను తెరిపిస్తా
- నవరత్నాలతో అందరి జీవితాల్లో వెలుగులు నింపుతా
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి

జమ్మలమడుగు (కడప) : మీ కడప బిడ్డగా రాష్ట్రవ్యాప్తంగా 3,648 కిలోమీటర్లు నా పాదయాత్ర సాగింది. దేవుడి దయతో మీ అందరి చల్లని దీవెనలతో ఆ పాదయాత్రను పూర్తి చేశాను. పాదయాత్రలో మీరు చెప్పిన కష్టాలను విన్నాను. బాధలను చూశాను. ప్రభుత్వ సాయం అందక ఇబ్బంది పడుతున్నా.. ప్రతి పేదవాడికి చెబుతున్నా.. మీ అందరికీ నేనున్నాననే భరోసా ఇస్తున్నా. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులో జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. అధికారంలోకి రాగానే బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్‌ను తెరుస్తామని, చేనేత కుటుంబాలకు నవరత్నాలతో పాటు తరువాయి 2లో..




## సమస్యాత్మక బూత్‌ల తనిఖీ

**పలు పోలింగ్ బూత్‌ల సందర్శన .. సీపీ మహేష్ చంద్ర లడ్డా**

కంచరపాలెం: ఈ నెల 11 న జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నేపథ్యంలో విశాఖ పోలీస్ కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా శుక్రవారం పలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎన్నికలు బూత్‌లను సందర్శించారు . ముఖ్యంగా కంచరపాలెం, మాధవధార తదితర ప్రాంతాల్లో ఆయన సందర్శించి సమస్యాత్మక పలు బూత్‌ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని చర్యలు చర్యలు చేపట్టామని వివరించారు. ఆయా బూత్ పరిధిలో ఉన్న అధికారులు స్థానికులతో అడిగి తెలుసు కున్నామని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు .ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక బలగాలతో పాటుగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తరువాయి 2లో..



### ప్రజాస్వామ్యానికి తూట్లుపొడిస్తే

## సహించేదిలేదు

- న్యాయం కోసం పోరాడితే ఎదురుదాడి చేస్తారా?
- కుట్రలు చేస్తే మూల్యం తప్పదు
- ఒత్తిడి తేవాలని చూస్తే వదలబోమని హెచ్చరిక
- ఐటీ దాడులకు వ్యతిరేకంగా
- విజయవాడలో నల్లబుంగలతో సీఎం నిరసన



అమరావతి: ఎన్నికల సమయంలో తెదేపాను నిర్వీర్యం చేసి, అభ్యర్థుల మనోధైర్యాన్ని కోల్పోయేలా కేంద్రం, వైకాపా ప్రవర్తిస్తున్నాయని తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. విజయ వాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద తరువాయి 2లో..

రామిత్రమా! అనకాపల్లి కాపాడుకుందాం సామాన్యుడి ఆవేదన నుండి పుట్టింది

జై అనకాపల్లి సేన




స్థానికుడే నాయకుడు, నాయకుడే స్థానికుడు

గ్యాస్ సిలండర్ గుర్తుకే మన ఓటు




ఓటు అడగడానికి కొణతాల సీతారాం గారికి ఉన్న అర్హతలు

ఇవి... ఆలోచించు మిత్రమా....!

- స్థానికుడు
- నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే మనిషి
- రాజ్యసభ సభ్యులు వి.వి. రమణ గారి తరువాత రైతులను అనకాపల్లి చరిత్రలో రెండో సారి రైతులను ఢిల్లీ రైలులో తీసుకువెళ్లి దేశ రాజధానిలో ధర్నా చేసిన రైతు పక్షపాతి
- రైతుల కోసం 90 రోజులు పాటు దీక్ష చేసిన నాయకత్వ లక్షణాలు
- వి.వి. రమణ షుగర్ ఫ్యాక్టరీకి నిధులు మంజూరుకు గాను విజయవాడలో 11 రోజులు పాటు ధర్నా చేసిన ఓర్పు, నిధులు సాధించికొచ్చినేర్పు.
- గ్రామాల్లో అవసరం బట్టి ఆర్థిక, నిత్యావసర, వైద్య సాయంకోసం ఎలాంటి అధికారం ఆశించకుండా చేపట్టిన ఏకైక వ్యక్తి
- బాలికా విద్యను ప్రోత్సహించడంకోసం సొంత నిధులతో సైకిళ్లను పంపిణీ చేసిన ఉదారత రైతుల కోసం వ్యవసాయ బావులు సొంత నిధులతో ఏర్పాటు.
- తాగునీరు లేకుండా ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అనకాపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు అడుగడుగునా ప్రోత్సాహం




ఇవన్నీ ఆయన అధికారం లేకుండా జనం కోసం చేసింది. అందుకే ప్రజలకు ఆయనంటే ఇష్టం

పోలింగ్ తేది.. 11-4-2019 గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు



స్థానిక నియోజకవర్గం బుచ్చియ్యపేట మండలం లోని గంటికోర్లం కోమట్లపూడి కొన్నెంపూడి పొట్టిదొరపాలెం ఎల్ సింగవరం చినప్పన్నపాలెం పి భీమవరం దిబ్బిడి బుచ్చియ్యపే త కందిపూడి కోయిలపల్లి గ్రామాలలో ఎలక్షను ప్రచారంలో పాల్గొని నవరత్నాల విశిష్టతను ప్రజలకు తెలియజేసారు. వై ఎస్ ఆర్ రైతు భరోసా. ఆరోగ్యశ్రీ, యువత వుపాది, ఫీజు రీయంబర్స్‌మెంటు, అమ్మవడి పింఛన్ల పెంపు, వై ఎస్ ఆర్ ఆశారా, వై ఎస్ ఆర్ గృహ నిర్మాణం, మద్యపాన నిషేధం మొదలగు నవరత్నాలను ప్రజలకు తెలియజేసారు.

# 17వవార్డులో టీడీపీ ఎన్నికల ప్రచారం



పెద్దాపురం : స్థానిక 17వవార్డులో గల వీరభద్ర కల్కి జెరాక్స్, ఇంటర్‌నెట్ వద్ద మాజీ కౌన్సిలర్ అత్తెం వీరభద్రరావు స్వగృహం వద్ద, ఛైర్మన్ రాజా సూరిబాబురాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో చంద్రబాబు నాయకత్వంలో, చినరాజప్ప ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని, మరలా చినరాజప్పను గెలిపించాలని ఛైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో అత్తెం వీరభద్రరావు, రంది సత్యనారాయణ, తాళాబత్తుల సాయి, మరుపూరి రాజు, ఆత్మ ఛైర్మన్ రాము, కల్కి ఇంటర్‌నెట్ ఇన్‌ఛార్జి అత్తెం రమేష్, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ దగ్గరపడుతున్న కొద్దీ
# బహిర్గతమవుతున్న అక్రమాలు
### - భారీగా పట్టుబడిన నగదు, మద్యం నిల్వలు ...




**హెరిటేజి డెయిరీ వాహనం నుండి స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ.1,08,390లు.**

చోడవరం : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బరిలో నిలిచిన అభ్యర్దుల పైరవీలు, అక్రమాలు ఒక్కొక్కటిగా బయిటపడుతున్నాయి. పట్టణంలోని చీడికాడ రోడ్డులో శుక్రవారం స్దానిక పోలీసులు జరిపిన దాడుల్లో హెరిటేజి డెయిరీ వాహనం నుండి సరియైన ఆధారాల్లేనటువంటి నగదు రూ. 1,08,390లు, అలాగే విశాఖ డెయిరీ వాహనం నుండి ఆధారాల్లేనటువంటి నగదు రూ. 2,02,050లు పోలీసులు పట్టుకున్నారు. దీనిపై సంబంధిత సిబ్బంది నుండి ఎటువంటి సమాచారం, ఆధారాలు లేకపోవడంతో పట్టణ ఎస్సై రామక్రిష్ణ ఆద్వర్యంలో సి.ఆర్.పి.సి. 41/102 క్రింద కేసు నమోదు చేసి నగదు సీజు చేసారు. అలాగే మండలంలోని ఎటువంటి ప్రబుత్వ అనుమతులు లేని 5 మద్యం గొలుసు దుకాణాలపై శుక్రవారం పోలీసులు జరిపిన దాడుల్లో 102 బీరు బాటిళ్లు, 192 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై క్రైం.నెం. 256/19 నుండి 260/19 కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రామక్రిష్ణ తెలియజేసారు. ఈ సందర్బంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొన్ని అసాంఘిక శక్తులు ఎటువంటి ప్రలోభాలకు కానీ, అసంఘిటిత కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వాటిని ముందుగా తెలుసుకున్న ప్రజలు పోలీసు లకు తగిన సమాచారం ఇవ్వాలన్నారు.



**విశాఖ డెయిరీ వాహనం నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు రూ. 2,02,050లు.**

# ఈద్‌గా స్థల సమస్యను పరిష్కరిస్తాం
### జనసేన ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి పసుపులేటి ఉషాకిరణ్



కంచరపాలెం : జనసేన పార్టీ అదికారంలోకి వస్తే మర్రిపాలెం ప్రధాన రహదారి బి.అర్ .టి .ఎస్ పనుల్లో ముస్లిం లు కోల్పో యిన ఈద్‌గా స్థలానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని ముస్లింలకు కేటా యిస్తామని జనసేన ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి పసుపులెట్టి ఉషాకిరణ్ హామీ ఇచ్చారు . ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది మస్జిద్ వీధి వద్ద శుక్రవారం ఆమే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మస్జిద్ కు వచ్చిన ముస్లిం సోదరులకు కరపత్రాలు అందజేశారు. ఈసందర్బంగా ప్రజలకు నాణ్యమైన పాలన అందించే లక్షంతో పవన్ జనసేన పార్టీ స్థాపించారని, తమపార్టీలో ధనబలం, కులబలం అనే ప్రసక్తే లేదని కేవలం వ్యక్తిత్వన్ని బట్టి అభ్యర్ధులను ఎంపిక చెయ్యడం జరిగిందన్నారు. అదేవిదంగా ముస్లిం మైనారిటీ లకు 3 స్థానాల్లో ఎంపి అభ్యర్ధులను ఎన్నికలలో పార్టీ తరపున నిలబెట్టడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అదికారం లోకి వస్తే ఆంధ్ర ప్రజలకు మంచి రోజులు వచినట్లేనని జవాబు దారి తత్వంతోనే పార్టీ విధివిధానాలు వుంటాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జగన్‌తోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం
### 12వ వార్డులో ముస్లింలతో కె.కె.రాజు భేటీ



అక్కయ్యపాలెం: ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించి, వారి అభ్యున్నతికి పాటుపడిన ఏకైక నాయకుడు దివంగత మహానేత వైఎస్సారేనని వైఎస్సార్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. స్థానిక 12వ వార్డులోని చిన్నూరు మసీదు ప్రాంతంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ముస్లిం మత పెద్దల నుంచి ఆశీర్వాదాలందుకున్నారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా పాదయాత్ర చేశారు. ముస్లిం నేతలతో కలిసి కాసేపు క్యారమ్ ఆడారు. అనంతరం ముస్లిం పెద్దలతో మాట్లాడారు. ముస్లింలకు రిజర్వేషన్లతో ఓ మెట్టు పైకెక్కించిన వైఎస్సార్ తర్వాత, ఆ స్థాయిలో వారి సంక్షేమానికి కృషి చేసే వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ముస్లింలంతా వైసీపీ గుర్తు సీలింగ్ ఫ్యాన్‌పై ఓటేసి, తనను గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. అన్ని వర్గాల అభ్యున్నతికి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.కె.రాజు వెంట పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు ముత్యం సూర్యారావు, వార్డు నాయకులు పోతు సత్యనారాయణ, ముస్లిం పెద్దలు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

12వ వార్డు నుంచి చేరికలు..

12వ వార్డులోని వివిధ పార్టీలకు చెందిన యువకులు, మహిళలు వైఎస్సార్ సీపీలో చేరారు. శుక్రవారం ఉదయం విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమక్షంలో పార్టీలో చేరారు. స్థానిక నాయకులు రవి, శ్రీను ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటా తిరిగి నవరత్నాలను ప్రచారం చేయాలని, ఓటింగ్ రోజు ప్రతి ఒక్క ఓటరూ ఓటేసేలా చూడాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మీ కడప బిడ్డగా..

రూ. 24వేలు ఇస్తామని, శనగ రైతులకు గిట్టుబాటు ధరల కల్పిస్తామని హామీ ఇచ్చారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో టీడీపీ నుంచి ఒకే కుటుంబం.. కాంగ్రెస్ నుంచి ఒకే కుటుంబం ఉండేది. వీరిద్దరు కూడా ఒకరినొకరు పొడుచుకున్నారు.. చంపుకున్నారు. వీరిద్దరి వల్ల ప్రతి గ్రామంలో కక్షలు వచ్చాయి. ఈ ఇద్దరు ఇప్పుడు వారి స్వార్థ రాజకీయాల కోసం ఒక్కటయ్యారు. ఇలాంటి పెద్దపెద్ద నాయకులు నాకు తోడుగా లేరు. కానీ నాకు అండగా ఉంది నాన్న ఇచ్చిన కుటుంబమే. అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం

అగ్రిగోల్డ్, కేశవరెడ్డి బాధితలను ఆదుకుంటామన్నారు. నవరత్నాలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతామని భరోసా ఇచ్చారు. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎం.సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలను ఆదరించి, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సభలో ఆయన ఏమన్నారంటే..

మీ కడప బిడ్డగా ...

జమ్మలమడుగు నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్‌గా చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి ఇక్కడ ఉండాల్సింది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనమంతా మౌనం పాటిద్దాం. గిట్టుబాటు ధరలేక రైతులు పడిన కష్టాలు చూశాను. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక తల్లిదండ్రులు ఫీజులు చెల్లించలేక.. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు నేను విన్నాను. సకాలంలో 108 రాక ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల ఆవేదన విన్నా.. పక్షపాతం వచ్చి ఆరోగ్య శ్రీ అందక వీల్‌చైర్‌లో వచ్చి నాతో చెప్పుకున్న బాధితుల పరిస్థితిని ఎప్పటికీ మర్చిపోలేను. పిల్లలను చదివించడం కోసం కూలీ పనులకు వెళ్తున్న అక్కాచెల్లెమ్మల బాధలు విన్నా. మద్యం షాపులు ఎక్కువై చిన్నాభిన్నమైన కుటుంబాలను చూశాను. ఉద్యోగాలు రాక తల్లడల్లితున్న విద్యార్థులను చూశాను. కడప స్టీల్ కోసం ఎదురు చూస్తున్న పిల్లలను చూశాను. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30వేల ఉద్యోగాలు భర్తీ అయ్యే పరిస్థితులు లేక పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్న యువతను చూశాను. నాన్నగారు.. దివంగత మహానే వైఎస్సార్ చేసిన మంచి పనుల గురించి మీరు చెప్పిన మాటలను విన్నాను. పరిశ్రమలు కావాలని, ఉద్యోగాలు రావాలని నాన్నగారు. బ్రాహ్మణి స్టీల్‌ను తీసుకొచ్చారు. కానీ ఆ స్టీల్ కూడా ఇప్పుడు పూర్తిగా మూతబడింది. దేవుడి దయ, మీ అందరి ఆశీస్సులతో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 నెలల్లోనే స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తాను.. 3 ఏళ్లలో పూర్తి చేస్తాను అని హామీ ఇస్తున్నాను.

## ప్రజాస్వామ్యానికి తూట్లుపొడిస్తే సహించేదిలేదు

ఐటీ దాడులకు నిరసనగా శుక్రవారం ప్రదర్శన చేపట్టారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా మోదీ ప్రవర్తిస్తున్నారంటూ అంబేడ్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం అందజేశారు. అనంతరం నల్ల బెలూన్లు ఎగరవేసి నిరసన తెలిపారు.

రాష్ట్రానికి న్యాయం చేయాలని మోదీని అడిగితే అందుకు వ్యతిరేకంగా ఎదురుదాడి చేస్తున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. ఇటీవల జగన్ మోదీని పొగుడుతూ మాట్లాడడం, అంతకుముందు పీయూష్ గోయల్ జగన్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేయడం వంటివి ఈ కుట్రలకు నిదర్శనాలని వివరించారు. గత రెండు రోజులుగా జగన్ లోటస్‌పాండ్‌లో కూర్చొని ఈ కుతంత్రాలకు పెద్ద ఎత్తున పథక రచన చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు, కర్ణాటక, దిల్లీల్లోనూ కేంద్రం ఈ తరహా దాడులే చేయిస్తోందని వివరించారు.

మోదీ బారి నుంచి ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కాపాడాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించి చేస్తున్న ఈ తరహా చర్యలకు తగిన మూల్యం చెల్లించుకుంటారని, వీటిని చరిత్రలో ఎప్పటికీ గుర్తుంచుకునేలా చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వాదులంతా దీన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. చట్టప్రకారం రాజ్యాంగబద్ధ సంస్థలను తమ పని చేసుకోనివ్వాలని, ఏకపక్షంగా వాటిపై ఒత్తిడి తేవాలని ప్రయత్నిస్తే మోదీని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. దేశాన్ని నాశనం చేయాలని మోదీ కంకణం కట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మొదట దేశం.. రెండో ప్రాధాన్యం పార్టీ.. మూడోది వ్యక్తిగతం అని నిన్న ఎల్‌కే అడ్వాణీ చెప్పారు. కానీ మోదీ దీనికి చాలా వ్యతిరేకం. ఆయనకు తొలుత వ్యక్తిగతం. తర్వాతే పార్టీ, దాని తర్వాతి ప్రాధాన్యం దేశంగా ఆయన భావిస్తారు అని చంద్రబాబు విమర్శించారు. భాజపా, తెరాస, వైకాపాను గంగలో కలిపే పరిస్థితి రావాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.

## సమస్యాత్మక బూత్‌ల తనిఖీ

జరగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు . ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే వృద్దులు, వికలాంగులు కొరకు క్యూలైన్లు, మంచినీటి వసతి, మౌలిక సదుపాయాల గురించి సిబ్బందికి పలు సూచనలు చేసారు. కార్యక్రములో డీసీపీ 2 నయీమ్ అజ్మీ , ఏసీపీ ఎం. దేవా ప్రసాద్ ,సీఐ కంచర పాలెం భవాని ప్రసాద్ ,మరియు సిబ్బంది పాల్గొన్నారు .

# ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపేవాణ్ణి
### ఎల్బీ స్టేడియం సభలో జనసేన అధినేత



హైదరాబాద్: ఆంధ్రా ప్రజలు వేరు.. పాలకులు వేరని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తన చేతిలో తెలంగాణ ఉద్యమం ఉండుంటే ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపించేవాణ్ణి అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ పాలనపై అడ్డగోలుగా మాట్లాడటం తనకు ఇష్టముండదన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో పవన్ మాట్లాడారు. ప్రతిపక్షం ఉండకూడదంటే ఎలా అని మోదీ, చంద్రబాబు, కేసీఆర్‌ను ప్రశ్నించారు. దేశభక్తి అంటే సినిమా థియేటర్‌లో నిరూపించుకోవాలా? అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో మార్పు రావాలని తాను కోరుకుంటున్నానన్నారు. తెరాసలోకి అన్ని పార్టీల నేతలు వచ్చేశారన్నారు. తన ముందే కేసీఆర్‌ను తిట్టిన నేతలంతా ఇప్పుడు తెరాసలో చేరిపోయారంటూ తలసాని, ఎర్రబెల్లి పేర్లను పవన్ ఉదహరించారు.

సరికొత్త తెలంగాణ కోసం యువరక్తం రాజకీయాల్లోకి రావాలని.. ఆవేశంతో కాకుండా ఆలోచనతో కూడిన తెలంగాణ కావాలన్నారు. ఉద్యమం కోసం పనిచేసిన ఆడపడుచులు కూడా ఉన్నారని వారికి కూడా అవకాశం దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. ప్రజలను రెచ్చగొట్టడానికి, కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టడానికి ఈ వ్యాఖ్యలు చేయడం లేదన్నారు. దేశ ప్రధానిగా బీఎస్పీ అధినేత్రి మాయావతిని చూడాలని ఉందంటూ తన ఆకాంక్షను పవన్ వెలిబుచ్చారు. ఛాయ్‌వాలా ప్రధానమంత్రి అయినపుడు మాయావతిని ప్రధానిగా ఎందుకు చూడకూడదని ప్రశ్నించారు. ఆమె ఎంతో బలమైన నాయకురాలని.. ఆమెలో అనురాగంతో కూడిన మాతృమూర్తిని చూశానన్నారు.

## సంప్రదాయానికి ప్రతికగా ఉగాది
### - జెసి-2 సీతారామారావు

విజయనగరం : సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉగాది వేడుకలు జరిపించాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్‌2 జె.సీతారామారావు ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఉగాది తెలుగుప్రజల అత్యంత ప్రీతిపాత్రమైన పండుగని గుర్తచేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలకు హాజరుకావాలని కోరారు. పంచాంగ శ్రవణం, కవిసమ్మేళనం, ఉగాది పచ్చడి ఏర్పాటు చేసి వేదికను మామిడి తోరనాలతో ఆకర్షిణీయంగా అలంకరించాలని తెలిపారు. ప్రభుత్వం తరపున నిర్వహించే ఈ కార్యక్రమానికి అబ్యుదయ రైతులను సన్మానించాలని, ఎన్నికల అబ్జర్వర్లను కూడా పిలవాలని, తెలిపారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి పిఎస్‌వి.లక్ష్మీనారాయణ, జెడ్పీ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, డిఎఫ్ఓ లక్ష్మణ్, డిపిఆర్‌ఓ ఎడి.డి.నాగర్జున, ముఖ్యప్రణాళికఅధికారి జె.విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ ఎడి కె.సునీల్‌రాజ్‌కుమార్, డిఇఓ జి.నాగమణి, సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న హైందవి తదితరులు పాల్గొన్నారు.





*విశాఖలోని రెడ్డి సామాజిక వర్గ నాయకులు, వ్యాపార వేత్తలు టీడీపీ ఎంపీ అభ్యర్ధి భరత్ తో సమావేశం నిర్వహించారు. స్వాతి ప్రమోటర్స్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్డి ఆత్మీయ సమావేశానికి మంత్రి గంటా శ్రీనివాసరావు గారితో కలసి భరత్ పాల్గొన్నారు. అభ్యర్దులు వర్గాలు కులాలకు అతీతంగా తెలుగుదేశం పార్టిని రాష్ట్రంలో అదికారంలోకి తీసుకురావల్సిన అవసరం ఉందని మంత్రి గంటా భరత్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి, లాలం భాస్కర్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో అందరం కలిసి అద్భుతమైన విశాఖ నగరాన్ని నెలకొల్పుదామని భరత్ పిలుపునిచ్చారు.*

........................

*విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్ధి భరత్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు. విశాఖ చిన వాల్తేర్ లో ఉన్న మోహమాదీ మసీదు ని భరత్ సందర్శించారు. శుక్రవారం నాడు నిర్వహించే పవిత్ర ప్రార్ధనల్లో పాల్గొన్న భరత్ ముస్లిం పెద్దలను ఆత్మీయంగా పలకరించారు..*

## విశాఖ తూర్పు నియోజకవర్గ
# అభివృద్ధికి కృషి చేస్తా
### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుహాసిని ఆనంద్



విశాఖ సిటీః నగర తూర్పు నియోజకవర్గ అభివృద్ధి కి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుహాసిని ఆనంద్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుహాసిని ఆనంద్ తూర్పు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో గడపగడపకు తిరిగారు. ఎమ్మెల్యేగా తనను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుహాసిని ఆనంద్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలు అన్ని వర్గాలకు న్యాయం చేయుటకు తాను కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజలు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా సుహాసిని భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని జోస్యం పలికారు. సుహాసిని ఆనంద్ కు ప్రజలు పూలవర్షం తో స్వాగతం పలకడం గమనార్హం. విశాఖ తూర్పు ప్రజలను తక్కువ టైంలోనే ఆకట్టుకోవడంలో సుహాసిని తన చతురతను ప్రదర్శిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొని సుహాసిని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గా భారతీయ జనతా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొని సుహాసినిని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించా లంటూ నినాదాలు చేశారు.

## భీమిలిలో జగజ్జీవన్ రావు
# జయంతి వేడుకలు



భీమునిపట్నంః భీమిలి నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాస రావు (అవంతి) భీమిలి పార్టీ కార్యాలయంలో మహానేత బాబు జగజ్జీవన్ రావు (బాబూజీ) జయంతి సందర్బంగా ఆయన చిత్రపఠానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ మహానేత బాబు జగజ్జీవన్ రావు (బాబూజీ) 5 ఏప్రిల్ 1908న బీహార్ లోని భోజ్పూర్ జిల్లా, చంద్వా గ్రామంలో దళిత కుటుంబంలో పుట్టి పెరిగి సామాన్య స్వతంత్ర కార్యకర్త నుంచి దళిత నాయకుడుగా , కేంద్ర మంత్రిగా , స్వాతంత్ర్య సమరయోధుడుగా మరియు గొప్ప రాజకీయ వేత్తగా ఎదిగారన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లుగా తాను అధికారం లోకి రాగానే యస్ సి, యస్ టీ వర్గాలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కోట కల్పించి, వాళ్లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఎక్కువగా నిధులు సమకూర్చుతానని ఈ సందర్బంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు యస్ సి కమ్యూనిటీ లీడర్ భాగం గోపాల రావు , గురయ్య రెడ్డి (యూనియన్ ప్రెసిడెంట్ ), శివ రెడ్డి (ఎక్స్ - ఆర్మీ ), మైలపల్లి లక్ష్మణ్ రావు, మహిళా అధ్యక్షురాలు ఎర్రమ్మ ,సన్నిబాబు, భాస్కర్, కళింగ రాజు మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దక్షిణ నియోజకవర్గ పీఠం వాసుపల్లిదే



డాబాగార్డెన్స్ : విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి అధికార పీఠాన్ని కైవసం చేసుకునే ది వాసుపల్లి గణేష్ కుమార్ అని, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో సమానమని అందరి కష్టసుఖాలను పాలు పంచుకుంటూ, తన తండ్రి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అహర్నిశలు కష్ట పడుతున్నారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ కుమారుడు గోవింద్ సాకేత్ పేర్కొన్నారు. గోవింద్ సాకేత్, టిడిపి నాయకురాలు, గనగళ్ల సత్యవతి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద్ సాకేత్ మాట్లాడుతూ తన తండ్రి ఎల్లప్పుడూ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపై అలుపెరగని కృషిని అందిస్తున్నారని తెలిపారు. తమ కుటుంబంపై ఆదరాభిమానాలు చూపుతున్న ప్రజలందరికీ ఈ సందర్భంగా సాకేత్ ధన్యవాదాలు తెలిపారు. గనగళ్ల సత్యవతి మాట్లాడుతూ కార్యకర్తలను ప్రజలను సొంత మనుషులుగా చూడటంలో వాసుపల్లి కుటుంబం ప్రథమ స్థానాన్ని ఆక్రమించిశిదన్నారు. సాకేత్, సత్యవతిల ప్రచారానికి ప్రజలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు, వాసుపల్లి అభిమానులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసుపల్లిని మరలా ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

# గెలుపోటములు దైవాధీనం

భీమునిపట్నంః అరకు పార్లమెంట్ సభ్యురాలు , ప్రస్తుత జనజాగృతి పార్టీ అధ్యక్షురాలు కొత్తపల్లి గీత శుక్రవారం భీమిలీ నూకాలమ్మ జాతర సందర్భంగా భీమిలీ అమ్మవారి కోవెలకు దర్శనానికి విచ్చేశారు. అనంతరం పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా భీమిలీ ప్రెస్ క్లబ్ కి విచ్చేసి విలేకరులతో మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేవని, రాజకీయ పార్టీలు అన్ని ప్రజలను డబ్బులతో కొనే ఒక వస్తువులులాగా భావిస్తున్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాలు ఒక వ్యాపారంగా మారాయని అన్నారు. ఒక మహిళగా మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించడానికి, మరియు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి వారి మంచి చెడ్డలపై తమ గళం వినిపించడానికి ఈ పార్టీ ఆవిర్భావం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేసారు.

ఇప్పటికి పార్టీలో 35 మంది సభ్యులు బరిలో ఉన్నారని, అందులో 30 మంది చాలా ఉత్సాహంగా , చురుకుగా తమ ప్రచారాలు సాగిస్తున్నారని అన్నారు. ప్రతి రాజకీయ పార్టీలు మొదట తమ వ్యక్తిగత లబ్ది, తరువాత పార్టీ లబ్ది, ఆ తర్వాతే ప్రజలు అన్నట్లుగా ఉన్నాయని, ఏ ఒక్క పార్టీ కూడా ప్రజా సమస్యలపై పోరాడటం లేదని, ఇది చాలా దురదృష్టకరం అని అన్నారు.

ఎన్నికల హామీలతో ప్రజలను మభ్యపెట్టి, ప్రలోభాలకు గురి చేసి ప్రజలని సోమరిపోతులుగా చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రజలను అమాయకులుగా, పిచ్చివాళ్లగా భావించి తాను ఏమి చెప్పినా వింటారనే రీతిలో అన్ని పార్టీలపై బురద జల్లుతున్నారని, పోలవరం ప్రాజెక్ట్ సందర్శనార్థం కొన్ని కోట్లు వెచ్చించారని, ఆ డబ్బుతో ప్రజల తాగునీటి సమస్యను పరిష్కారం చెయ్యొచ్చని అన్నారు. అలాగే మీరు అరకు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిచారుగా. మరి ఇప్పుడు విశాఖ నియోజకవర్గ పరిధిలో ఎందుకు పోటీ చేస్తున్నారని అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఎప్పుడు ఒక నియోజక వర్గానికి పరిమితం కాకూడదని ఉత్తరాంధ్రలో తమ గళం వినిపించడానికి విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, గెలుపు ఓటములు దైవాధీనం అని చెప్పారు. అలాగే మత్స్యకారులు ఎన్నో సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని కనీస బీమా వసతులు లేకుండా వేటకు వెళ్తున్నారని , వారి సమస్యలు తీర్చేవారు లేరని అన్నారు జనజాగృతి పార్టీకి వోటు వేసి విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా తనని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# గంటాకు వాల్తేర్ క్లబ్ మద్దతు



డాబాగార్డెన్స్ః విశాఖ ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి , రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావుకు రాష్ట్రంలోనే అతిపెద్ద మెజారిటీ వచ్చేందుకు కృషి చేస్తామని వాల్తేర్ క్లబ్ హామీ ఇచ్చింది. నగరంలోని మేఘాలయ హోటల్ లో ఇంటరాక్టివ్ సెషన్ విత్ గంటా శ్రీనివాసరావు పేరిట వాల్టేర్ క్లబ్ సమావేశాన్ని నిర్వహించింది. సమావేశంలో వైజాగ్ నగర ప్రముఖులతో పాటు నార్త్ నియోజకవర్గంలో నివసించే క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. క్లబ్ సభ్యుడు పి. కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ గంటా లాంటి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి నార్త్ లో పోటీ చేయడం నార్త్ నియోజక వర్గంతో పాటు విశాఖ ప్రజలకు అదృష్టమన్నారు. సేవాదృక్పథం, సమర్ధ నాయకత్వం, అద్భుతమైన పరిపాలనాదక్షత, స్నేహశీలి లాంటి గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి గంటా అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని క్లబ్ సభ్యులంతా గంటా శ్రీనివాసరావుకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అపూర్వ విజయాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ మద్దతు సమావేశాన్ని నిర్వహించడం వల్ల క్లబ్ సభ్యులలో, ఐక్యత పెరుగుతుందని అన్నారు. 1999లో రాజకీయాలకు వచ్చిన వెంటనే టీడీపీ, చంద్రబాబు నాయుడు ఆదరిస్తే విశాఖ వాసులు ఆత్మీయంగా అక్కున చేర్చుకున్నారన్నారు. ఉత్తర నియోజకవర్గానికి నేను రాగానే 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుపు ఖాయమని తెలిసిందన్నారు. నామినేషన్ వెయ్యగానే ప్రజలందరి ఓట్లన్నీ తనకేనని అర్థమైందని అన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద మెజారిటీకి అర్హత ఉన్న నియోజకవర్గం నార్త్ అని తెలిపారు. ఇక దేశం గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబు, అయితే దేశం సిగ్గుపడే నాయకుడు ప్రతిపక్ష నేత జగన్ అని గంటా విమర్శించారు. ఇప్పుడే కాదు మళ్ళీ ,మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని, మనం ఇలానే అభివృద్ధి బాట కొనసాగించాలని గంటా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తాను ఎన్నికల్లో గెలిచిన తర్వాత, నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి తో మాట్లాడతానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశి విశ్వనాథం, క్లబ్ ప్రతినిధులు కంకటాల మల్లిక్ ,సుంకర రవీంద్ర, సోమనాథ్, అనేకమంది క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

### ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో
## బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు
### ఏపీఈపీడీసీఎల్ యండీ రాజబాపయ్య



విశాఖ సిటీః అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన అకుంఠిత దీక్షాపరుడు బాబూ జగ్జీవన్ రాం అని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రాజబాపయ్య పేర్కొన్నారు.

బాబూ జగ్జీవన్ రాం 112వ జయంతి సందర్భంగా శుక్రవారం గురుద్వార దరి సంస్థ కార్పోరేట్ కార్యాలయం వద్ద ఘనంగా నివాళు లు అర్పించారు. తొలుత కార్పోరేట్ కార్యాలయ ప్రాంగణంలోని బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రాజబాపయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె.రాజబాపయ్య మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన పోరాటం చాలా గొప్పదని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనటమే కాకుండా కేంద్ర ప్రభుత్వంలో వ్యవసాయ శాఖామంత్రిగా, కార్మిక శాఖామంత్రిగా, రక్షణ శాఖామంత్రిగా, ఉప ప్రధానిగా దేశ ఆర్థికాభివృద్ధికి ఎనలేని కృషిచేశారన్నారు. ఇటువంటి మహానీయుల జీవితాలను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్స్ టివియస్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.రమేష్ ప్రసాద్, సిజిఎమ్లు పి.నాగేశ్వరరావు, పి.వి.వి.సత్యనారాయణ, కె.యస్. ఎన్. మూర్తి, ఓ.సింహాద్రి, పి.యస్.కుమార్, జి.శ్రీనివాసరెడ్డి, సిజిఆర్ఎఫ్ ఛైర్పర్సన్ డి.ధర్మారావు మరియు కార్పోరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

# స్ఫూర్తి ప్రదాత జగజ్జీవన్‌రామ్



ఆంధ్రవిశ్వవిద్యాలయంః వర్తమాన సమాజానికి స్ఫూర్తి ప్రదాతగా బాబు జగ్జీవన్‌రామ్ నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని టిఎల్ఎన్ సభామందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ నాగేశ్వర రావు పాల్గొన్నారు. ముందుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చిన్నతనంనుంచి ఎన్నో అవమానాలను ఎదుర్కొని వాటిని ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలిగా జగ్జీవన్‌రామ్ నిలుస్తారన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య కె.రామమోహన రావు, ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య టి.వినోద రావు, ఉస్మానియా వర్సిటీ ఆచార్యులు పి.మత్తయ్య, మలేషియాలోని లింకన్‌వర్సిటీ ఆచార్యులు స్వామి, ఆచార్య యోహాన్ బాబు, ఆచార్య పి.అర్జున్, ఆచార్య మధుసూధన్, ఆచార్య టి.వెంకట క్రిష్ణ తదితరులు ప్రసంగించారు.

# శిష్టకరణాలను ఓబీసీల్లో చేర్చాలి
### ఆ పార్టీకే మా మద్దతు




డాబాగార్డెన్స్: శిష్టకరణాలను ఓబిసి వర్గంలో చేర్చే వారికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణాల అసోసియేషన్ చైర్మన్ రామచంద్రమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాల నుంచి శిష్టకరణం కులస్తులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. అసోసియేషన్ కమిటీ ప్రతినిధి కె. ఎస్. పట్నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 20 లక్షల మంది శిష్టకరణాలు ఉన్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. విశాఖలో రైల్వేజోన్, ప్రత్యేక హోదా తదితర అంశాల కోసం సుదీర్ఘ పోరాటం తమ అసోసియేషన్ తరఫున చేశామన్నారు. అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీ భగవాన్ మాట్లాడుతూ తమ సమస్యలను ఏ పార్టీ అయితే పరిష్కరిస్తుందో ఆ పార్టీకి మద్దతు తెలిపి ఈ ఎన్నికలలో గెలిపించుకుంటామన్నారు. ప్రస్తుతం వైఎస్ఆర్ సీపీ కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. జీవీఎంసీ ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. నగర మేయర్ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు సన్ మూర్తి, మురళీధర్, నర్సింగ్, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డా. బాబు జగ్జీవన్ రామ్ 112వ జయంత్సోవము



విశాఖపట్నం : బీచ్ రోడ్ లో గల డా. బాబు జగన్జీవన్ రామ్ విగ్రహం వద్ద జగ్జీవన్ రామ్ వారి 112వ జయంత్సోవము రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచబడింది.

ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను జిల్లా కలెక్టర్ భాస్కర్ ఐ.ఎ.యస్. కొనియాడారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన శ్రీ జగ్జీవన్ రామ్ స్వతంత్రోద్యమ నాయకుడిగా, యువ రాజకీయ నాయకుడిగా ఉత్తమ శాసన సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా మన్నన పొందిరి. ఆయన స్వతంత్ర భారతదేశ మొట్ట మొదటి ప్రభుత్వంలో అతి పిన్న వయసులో కేంద్ర మంత్రి గా చేరి అత్యంత సీనియర్ మంత్రిగా, దేశ ఉపప్రధానిగా దేశ ప్రజల మన్నన పొందారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా రైల్వే, కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా ఎన్నో ప్రజోపయోగ్య మైన కీలక నిర్ణయాలు చేసి భారత దేశ అభివృద్ధికి పాటు పడ్డారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికారు. రక్షణ మంత్రిగా పని చేసిన యొద్ద సమయములో తన సమర్ధతని నిరూపించారు.

సౌమ్యశీలి, సమతావాది, మానవతా మూర్తిగా దేశ పురోభివృద్ధికి జీవితమంతా అవిరళ కృషి చేసిన శ్రీ జగ్జీవన్ రామ్ గారి జీవితము నేటి తరం వారికి ఆదర్శం అని వక్తలు కొనియాడారు.

సాంఘిక సంక్షేమ శాఖ వారు డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వి.జయ ప్రకాష్ , జిల్లా పరిషత్ జజుా, డి.వి.రమణ మూర్తి గారు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.రామారావు గారు, డి.పి.ఓ. శ్రీమతి కృష్ణ కుమారి గారు, డ్వామా పి.డి. గారు, రాజ కార్పోరేషన్ ఇడి గారు, మరియు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కోసం ఖండాంతరాలు దాటి కాకినాడలో ప్రచారం

కాకినాడ: ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా పిలువబడి నప్పుడే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి జరుగుతుందని నమ్మిన వ్యక్తి పవన్ కళ్యాణ్ ఆశయాలు,సిద్దాంతాలు నచ్చి ఖండాంతరాలు దాటి కాకినాడ చేరి కాకినాడ జనసేన పార్టీ తరుపున ప్రచారం చేస్తున్నారు.కాకినాడకు చెందిన ప్రసన్న ,ఆనంద్ అనే స్నేహితులు లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు.అయితే ఎన్నికల వేళ తమవంతుగా జనసేన తరుపున ప్రచారం చేయాలనే ఉద్దేశంతో కాకినడ కు చేరుకున్నారు. మరో యువకుడు బెంగుళూరు నుంచి కాకినాడలో జనసేన పార్టీ విజయానికి కృషి చేస్తున్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసమే పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా స్థాపన



డాబాగార్డెన్స్ : భారత దేశంలోని ప్రజల శ్రేయస్సే పరమావధిగా బ్రహ్మర్షి పితామహ పత్రీజీ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించారని విశాఖ పార్లమెంట్, విశాఖ దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి జయ వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం విజయ ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ తమ పార్టీ తరపున ఆంధ్రప్రదేశ్ లో 120 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా, 25 ఎంపి స్థానాలకు పోటీ చేస్తామన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, పార్టీ నేత నమ్మి అకేస్ కుమార్ మాట్లాడుతూ తమ పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. అందరిని శాకాహారులుగా, సజ్జనులుగా చేయడం ధ్యానాన్ని, సైన్స్ లో అన్ని స్కూళ్లలో కళాశాలలో పాఠ్యాంశం చేయడం, ప్రజలలో మరణ భయం తీసివేయడం, ఆర్థిక స్థోమత లేని క్రీడాకారులకు, విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించడం, పల్లెల్లో, పట్టణాల్లో పరిశుభ్రత నెలకొల్పడం, అన్ని రంగాల్లో కంప్యూటరీకరణను మరింత పెంచడం, ఆధ్యాత్మిక పార్టీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా నెలకొల్పడం తదితర అంశాలను నమ్మి అకేస్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 6 ,7, 8 తేదీల్లో పార్టీ వ్యవస్థాపకులు పత్రీజీ విశాఖపట్నం జిల్లాలో పార్టీ ప్రచారం చేయబోతున్నట్లు ప్రకటించారు. తమ పార్టీ గుర్తు ఫ్లూటు పై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# విజయభాను
## సంపాదకీయం

### సంకీర్ణంలోనూ భాగస్వామ్యం

లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి లేదా కూటమికి మెజార్టీ లభించే సూచనలు కనిపించకపోవడంతో, ప్రతి ప్రాంతం కీలకమైందిగా మారుతున్నది. ఈ నేపథ్యంలో ఈశాన్య రాష్ట్రాలలోని 25 స్థానాలలో 21 స్థానాలు దక్కించుకోవాలని బీజేపీ నాయకత్వం పట్టుదలగా ఉన్నది. బీజేపీకి కాంగ్రెస్ నుంచి గట్టి ప్రతిఘటన ఎదురుకాలేదు. కానీ తీరా ఎన్నికలు సమీపించే సమయానికి పౌరసత్వ సవరణ బిల్లు మూలంగా ఈశాన్య ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ప్రబలింది. దీంతో ఇంతకాలం బీజేపీకి సన్నిహితంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు విడిగా పోటీ చేస్తున్నాయి. అస్సాంలోని కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తులను రాహుల్ గాంధీ పట్టించుకోకపోవడంతో, ఆ పార్టీ నాయకులంతా కట్టగట్టుకొని బీజేపీలో చేరారు. దీంతో అనూహ్యంగా 2016లో అస్సాంలో అధికారానికి వచ్చిన బీజేపీ, వెంటనే మొత్తం ఈశాన్య రాష్ట్రాలలో పట్టు సాధించడానికి పథకం వేసింది. ఈశాన్యంలోని ప్రాంతీయ పార్టీలను కలుపుకొని నార్త్ ఈస్ట్ డెమొక్రాటిక్ అలయన్స్ (నెడా) పేర ఒక కూటమిని ఏర్పాటు చేసింది. భారీ ఎత్తున తమ పార్టీలోకి వలసలను ప్రోత్సహించింది. ఈ క్రమంలో అస్సాంతో పాటు అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి పదవిని దక్కించుకున్నది. నాగాలాండ్, మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాలలో సంకీర్ణంలో భాగస్వామిగా మారింది. ఒక్క సిక్కింలో మాత్రం సిక్కిం డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు, ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ నెడాలో కొనసాగుతూనే, బీజేపీకి కాలు మోపడానికి ఏ మాత్రం సందివ్వలేదు. ఈశాన్యంలోని ప్రజల మద్దతు పొందడానికి తహతహలాడే జాతీయపక్షాలు అక్కడి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మాత్రం విఫలమయ్యాయి. భిన్నజాతుల మధ్య వైషమ్యాలను పరిష్కరించి, సామాజిక అభివృద్ధిని సాధించే పరిణతి జాతీయ నాయకత్వం అవసరం. ఈశాన్య ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించాలనే స్పృహ కేంద్ర పాలకులకు ఉండాలె. దీనివల్ల ఈశాన్యంలో జాతుల కలహాలు, మిలిటెంట్ ఉద్యమాలు సమసిపోయి, శాంతియుత పరివర్తన సాధ్యమవుతుంది. పొత్తులతో ఎనిమిది రాష్ట్రాలను చేతపట్టుకున్నప్పటికీ, సైద్ధాంతిక కారణాల రీత్యా ఈ రాజకీయపక్షాలతో ఎన్నికల కూటమిని ఏర్పాటుచేయడంలో విఫలమైంది. దీంతో ఈశాన్యం బీజేపీకి, కాంగ్రెస్‌తోపాటు ప్రాంతీయ రాజకీయపక్షాల నుంచి కూడా పోటీ ఎదురవుతున్నది. ఈశాన్య రాష్ట్రాలలోని వివిధ జాతులకు ప్రాతినిధ్యం వహించే ప్రాంతీయ పార్టీలను బీజేపీ కూడగట్టగలడానికి ప్రధాన కారణం కేంద్రంలో అధికారంలో ఉండటమే. ప్రపంచీకరణ నేపథ్యం లో మధ్య ఆసియా నుంచి మన దేశ భూభాగం ద్వారా ఈశాన్య రాష్ట్రాల మీదుగా తూర్పు ఆసియా దేశాలకు రహదారుల నిర్మాణం కీలకంగా మారింది. ఈ క్రమంలో లుక్ ఈస్ట్ పాలసీ పేర కేంద్రం ఈశాన్య రాష్ట్రాలలో మౌలికవసతుల కల్పనకు భారీ ప్రాధాన్యం ఇస్తున్నది. ఈ ప్రాంతంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. దాదాపు అన్ని ఈశాన్య రాష్ట్రాలలో రహదారుల నిర్మాణం సాగుతున్నది. ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలలో రహదారుల నిర్మా ణం కోసం దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలను కేంద్రం వివిధ మార్గాల ద్వారా మం జూరు చేసింది. దీంతో నిధుల కోసం అన్ని పార్టీ లు బీజేపీ ప్రభావంలోకి వచ్చాయి. మరోవైపు బీజేపీ నాయకత్వం కాంగ్రెస్‌కు స్థానం లేకుండా చేసే ఉద్దేశంతో పకడ్బందిగా వ్యవహరిస్తున్నది. కాంగ్రెస్‌కు స్థానం లేకుండా చేసే క్రమంలో బీజేపీ వివిధ పక్షాలతో కూటమి కట్టడం వరకు సఫలమైంది. అయితే సైద్ధాంతికంగా బీజేపీకి, ఈశాన్యంలోని రాజకీయశక్తులకు ఏ మాత్రం పొసగదు. ఎప్పుడూ ఘర్షణ సాగుతూనే ఉంటుంది. గతేడాది నాగాలాండ్‌లోని గిరిజన సంస్థల్లో మహిళా రిజర్వేషన్ వివాదాస్పదం కావడం ఇందుకు ఉదాహరణ. అక్కడ కనిపించింది మహిళా వ్యతిరేకత కాదు, తమ ఆంతరంగిక అంశాల్లో ఏదో సాకుతో పరాయిశక్తులు జోక్యం చేసుకుంటున్నాయనే ఆందోళన చెలరేగింది. ఈశాన్యంలోని జాతులు మనోస్థితికి ఈ వివాదం అద్దం పట్టింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పౌరసత్వ బిల్లును ముందుకు తెచ్చినప్పుడు ఈశాన్య ప్రజలలో బీజేపీ వ్యతిరేకత తీవ్రస్థాయిలో వ్యక్తమైంది. దీంతో నెడా కూటమిలోని ప్రాంతీయ పక్షాలు బీజేపీకి దూరమయ్యాయి. బీజేపీ ఎంతో నేర్పుతో నిర్మించిన కూటమి నిలువలేకపోయింది. అస్సాంలోని అసోం గణపరిషత్, బోడో పార్టీతో పాటు నాగాలాండ్‌లోని ఓ పార్టీ తప్ప, మిగతా పక్షాలన్నీ బీజేపీకి దూరం జరిగాయి. బీజేపీతో కలిసి ఉంటే ప్రజల వ్యతిరేకతను ఎదుర్కొనవలసి వస్తుందని అవి భావిస్తున్నాయి. అయితే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రస్తుతానికి విడిగా పోటీచేస్తున్న ఈ పార్టీలు, ఎన్నికలు ముగిసిన తర్వాత అవసరమైతే బీజేపీతో కలువడానికి అవి ఏ మాత్రం వెనుకాడవు.

## ప్రలోభాలుంటాయ్.. అప్రమత్తంగా ఉండండి!

- ప్రతి ఒక్క ఓటూ ప్రధానమే
- బూత్ కన్వీనర్లతో వైసీపీ అభ్యర్థి కె.కె.రాజు



విశాఖపట్నం : ఎన్నికల తేదీ సమీపిస్తోంది. ప్రజాబలంతో గెలవలేని టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ప్రలోభాలకు తెరతీస్తారు. అప్రమత్తంగా ఉండాల్సిందిగా వైఎస్సార్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, వార్డు బూత్ కన్వీనర్లను హెచ్చరించారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా నియోకవర్గ పరిధిలోని 31, 32, 40వ వార్డులకు చెందిన బూత్ కన్వీనర్లు, ముఖ్య నేతలతో నగరంలోని నాలుగోపట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోనున్న శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ సమయం ముగిసేంత వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ విజయానికి అనునిత్యం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూటకపు హామీలతో జనాల్ని మభ్యపెట్టాలన్న టీడీపీ కుటిల ప్రయత్నాలు బెడిసికొడుతుండటం వల్లే బూత్ ఏజెంట్లు, కన్వీనర్లపై కుట్రలకు దిగుతున్నారని ఆరోపించారు. ఎన్నికల రోజు చివరి నిముషం వరకు మన పార్టీ సంక్షేమ పథకాలు, నవరత్నాల గురించి ప్రచారం చేసి ఓటింగ్ పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న సీఎం అయితే ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు అందుకోగలరన్నారు. వార్డులవారీ జరిగిన ఈ సమావేశాల్లో 31వ వార్డు అధ్యక్షుడు షేక్ జుబైర్, 32వ వార్డు అధ్యక్షుడు కె.వి.బాబా, 34వ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, పార్టీ బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



*విశాఖ ఉత్తర నియోజకవర్గం లో గల 39 ,33 వార్డు ల లో ముఖ్య నాయకుల సమవేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు సన్నద్ధం కావాలని విశాఖ పార్లమెంటరీ పరిశీలకులు కె.సత్యనారాయణరాజు మరియు విశాఖ ఉత్తర నియోజకార్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.*

## ఘనంగా బాబూ జగజ్జీవన్‌రామ్ 112వ జయింతి వేడుకలు




చోడవరం : పట్టణంలోని ఇందిర కాలనీలో గల కమ్యూనిటీ భవనంలో శుక్రవారం దివంగత నేత బాబూ జగజ్జీవన్‌రామ్ 112వ జయింతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా నాయకుడు గజ గంటి సురేష్ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ఉపన్యాసకులు నడుపూరి దేముడు మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించిన మహానుభావుల్లో బాబూ జగజ్జీవన్‌రామ్ ఒకరన్నారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి జగజ్జీవన్‌రామ్ అని తెలిపారు. దేశంలో ఆనాడు కరువు పరిస్థితులు నెలకొన్నప్పుడు నూతన వంగడాలు ప్రవేశపెట్టి ఆహార కొరత తీర్చారన్నారు.

దేశ ప్రధానిగా, రక్షణ, న్యాయశాఖ, వ్యవసాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారని తెలియజేసారు. దళితులకు ఎన్నో సేవలు చేసిన జగజ్జీవన్‌రామ్ జయింతి రోజును సమర్ధ దివాస్‌గా ప్రభుత్వం ప్రకటించాలన్నారు.

## కార్మికుల అభివృద్ధికి పెద్దపీట వేస్తా

### పార్లమెంటరీ అభ్యర్థి వి.వి లక్ష్మీనారాయణ



విశాఖపట్నం : పార్లమెంటరీ అభ్యర్థి వి.వి లక్ష్మీనారాయణ జెడి తన ఎన్నికల ప్రచారాన్ని పశ్చిమ నియోజకవర్గం నుంచి ప్రారంభించారు ఈరోజు నావెల్ డాక్యార్డ్ గేట్ మీటింగ్ లో పాల్గొన్న కార్మికులను కలుసుకొని జనసేన పార్టీ కార్మికుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వారి సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటుం దని హామీ ఇచ్చారు.

ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖపట్నం ఒక మినీ ఇండియా అని ఈ నగరంలో అన్ని రకాల మతాలవారు కులాల వారు కలిసిమెలిసి ఉంటారని ఇలాంటి ప్రశాంతమైన నగరానికి ఇంకా ఎంత అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని.

దానికి కి జనసేన పార్టీ ఆ దిశగా కృషి చేస్తుందని వి.వి లక్ష్మీనారాయణ తెలియజేశారు ఆయనతో పాటు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి జె.వి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. మరియు ఈరోజు నగరంలో గల హెచ్డిఎఫ్సి ఉద్యోగులు లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆఫీస్ లో చేరారు హెచ్డిఎఫ్సి ఉద్యోగులను వివి లక్ష్మీనారాయణ గారు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## మెట్టకుర్రులో మల్లాడి ఎన్నికల ప్రచారం



యానాం : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.వైద్య లింగంకు మద్దతుగా పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు మెట్టకుర్రులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం సీతమ్మపేట, మత్స్యకారపేట, వంశీ కృష్ణ కాలనీ, ఆది ఆంధ్రపేట, రమాభాయి కాలనీ, మెట్టకుర్రులలో రోడ్ కార్నర్ సమా వేశాలు నిర్వహించి ఈనెల 18న జరగనున్న పుదుచ్చేరి పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ ఓట్లు వేసి గెలిపించాలన్నారు. తాను చేసిన అభివృద్ధికి ప్రజలు ఓట్లు వేసి నిరూపించాలన్నారు. ఈ ప్రచారంలో సూర్యప్రకాష్, మల్లాడి విష్ణుమూర్తి, జ్యోతి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఆయా గ్రామ పెద్దలు, యువజన సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫరింపేటలో ఎన్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచారం



యానాం : ఆలిండియా మదురాజ్యం పార్టీ (ఎన్ఆర్) అభ్యర్థి డా.పి.నారాయణసామికి మద్దతుగా 6 పార్టీ నాయకులు పురంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఫరంపేట, ఆడబడుచుల కాలనీ, న్యూ రాజీవ్‌నగర్, అయ్యన్న నగర్, వైఎస్ఆర్ కాలనీ, సుభద్రనగర్‌లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజేపీ, అన్నాడిఎంకె, పిఎంకె, ఎన్ఆర్ కాంగ్రెస్‌పార్టీల ఉమ్మడి అభ్యర్థికి ఓటు వేయాలన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి వుందని, అదే తరహాలో యువకుడైన డా.కె.నారాయణసామికి టిక్కెట్ ఇచ్చారని, ఆయనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ ప్రచారంలో యానాంశాఖ అధ్యక్షులు మల్లాడి శ్యాముల్, దాసరి అప్పారావు, మెల్లం సత్యనారాయణ, కుమారి, సుబ్బారావు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మెగా అభిమానుల ముఖ్య సమావేశం



గాజువాక : దేశ,రాష్ట్ర భవిష్యత్ ను నిర్ణయించడానికి మనం వేసే ఓటు ఎంతో దోహదపడుతుందని అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామినాయుడు అన్నారు .శుక్రవారం పాతగాజువాక 60 అడుగుల రోడ్ ఏ.ఆర్ గ్రాండ్ హోటల్లో మెగా అభిమానుల ముఖ్య సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామినాయుడు పాల్గున్నారు .ఈ సందర్భంగా స్వామినాయుడు మాట్లాడుతూ ఈ నెల 11 వ తేదిన జరుగు సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ గెలిపి లక్షంగా మెగాభిమానులంతా కష్టబడి పనిచేయాలని అన్నారు . గాజువాక నియోజక వర్గంలో ఉన్న అన్ని వార్డలలో జనసేన పార్టీ విడుదలచేసిన మెనిఫెస్టును ,పార్టీ గుర్తు గాజుగ్లాసు ను ప్రజల వద్దకు వెల్లి వివరించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు .ఈ నియోజక వర్గంనుండి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నరని ఇక్కడ పవన్ కళ్యాణ్ గెలుపుతో గాజువాక నియోజక వర్గమే కాకుండ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. విశాఖ నగరంలో ఎక్కువుగ అధికార ,ప్రతిపక్ష పార్టీలవారు భూకబ్జాలకు నిలయంగా మలుచుకున్నారన్నారు.అటువంటి కబ్జాదారులవారి భరతం పట్టేందుకు అవినీతి పాలిట సింహ స్వప్నం ఐనటువంటి జనసేన పార్టీ నుండి విశాఖ ఎంపిగా.మాజి సిబిఐ జాయంట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మినారాయణ ను పోటి కి రంగంలో దింపేరన్నారు.అప్పటినుండి టిడిపి,వైకాపాలకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నారన్నారు.తిప్పల రమణారెడ్డి మాట్లాడుతూ కత్తికంటే పదునైన ఆయుధం ఓటు అని అటువంటి ఓటు ఆయుధాన్ని కరన్సీనోటుకు,మద్యం సీసాలకు ప్రలోభపడకుండా ప్రజలకు నిత్యం అందుబాటులోఉండే నాయుకలకే తమ అముల్యమైన ఓటు వేయాలని అన్నారు .పవన్ ముఖ్యమంత్రి ఐతే రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాకుండ అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు. వెంకరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడిలు,అరాచకాలు ఎక్కువైపోయాయని వాటినుండి ప్రజలకు విముక్తి కలిగించేందుకు జనసేన పార్టీ ఆవిర్భవించిందని అన్నారు .కులమత ,జాతివిబేధాలులేని పార్టీ జనసేన పార్టీ ఒక్కటేనని అన్నారు .వేల కోట్లరూపాయలను కాదనుకుని ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే పవన్ కళ్యాణ్ రాజకీయంలోకి వచ్చారని చెప్పేరు .ఈ కార్యక్రమంలో చంద్రక రామదాసు ,బొంత్ కనకరాజు ,నర్సింగ్ ,నానజీ ,శ్రీను ,మాజి కౌన్సలర్ లంకా లత ,వాసు , మల్లికా, సాయితేజ ,మణికంఠ ,భరత్ ,గని ,సాయి ,లోకేష్ ,సతీషు ,తేజ ,గణేష్ ,శ్రీను ,చందు ,హరి ,వాసు, మధు, ప్రసాద్ ,కిరణ్ ,బాషా ,పవన్ ,కిషోర్ ,బాబీ ,అప్పారావు ,కుమార్ పాల్గున్నారు

## ఘనంగా బాబు జగజీవన్ జయంతి వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది మహారాణీ వీధి జై భీమ్ జై రామ్ సంక్షేమ సంఘం అధ్వయంలో బాబు జగజీవన్ 112 జయంతి వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు బిజేపి వార్డు నాయకుడు కాళ్ళ ఆదిబాబు కూడలి వద్ద నున్న బాబు జగజీవన్ రావు విగ్రహనికి పులమాలలు వేసి నివాళ్లు అర్పించారు .ఆయన ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఈసందర్భంగా ఆయన కోరారు .కార్యక్రమంలో సంఘం అద్యక్షులు ఉప్పటి అచ్చరావు ,కార్యదర్శి ముప్పిడి నర్శింగరావు, కోశాదికారి కడితి దుర్గా కైలాష్ ,ముప్పిడి గౌరీ ప్రసాద్ తదితరులు పాల్గున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

**ప్లాట్లు అమ్మకంనకు గలవు**
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## ఘనంగా జగ్జీవన్ రామ్ 112వ జయంతి



దేవరాపల్లి : నవభారత నిర్మాణానికి కృషి చేసిన దళిత జాతి వైతాళికుడు బాబూ జగజీవన్ రామ్ అని అంబేద్కర్ యూత్ సంఘము అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు .స్థానిక అంబేద్కర్ కాలనీ లో శుక్రవారం బాబూజీ 112 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి .జగ్జివం రామ్ చిత్రపటానికి దళిత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు .ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ పిన్న వయసులోనే స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన నాయకుడు .కుల రహిత సమాజం కొరకు జీవితాంతం కృషి చేసిన నేత అన్నారు .సామాజిక చరిత్రలో ఎన్నో అధ్యాయాలను నెలకొల్పిన రాజకీయ దురంధరుడు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను వర్తమాన ,భవిష్యత్ తరాలకు అందించడమే ఆయనకు మనమిచ్చే నివాళి అన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా దళిత యువకులు మూనూరు మహా లక్ష్మి ,వేపచెదు సత్యనారాయణ సమకూర్చిన పరీక్ష అట్టలు, పెన్నులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎలుసురి చిన మహాలక్ష్మి, పరవాడ అప్పారావు, కాటపల్లి అచ్చిబాబు, ఎస్.రాజబాబు, నాగభూషణం, కె.అప్పారావు, రవి ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా నూకాలమ్మతల్లి పండుగ

**భారీ అన్నసమారాధన-భక్తులు నుండి విశేషస్పందన**

పరవాడ : మండలకేంద్రమైనపరవాడలో నూకాలమ్మ తల్లి పండుగ అంగరంగవైభవంగా జరిగింది. వేకువజాము నుండే భక్తులు అందరూ అమ్మవారినిదర్శించుకున్నారు.జడ్పిటిసి సభ్యులు పైలజగన్నాదరావు, ఎంపిం ి మాసవరపు అప్పల నాయుడు, పరవాడ ఎంపిటిసిసభ్యులు పైలశ్రీనువాసురావు, సిరపురపు అప్పల నాయుడు,మాజీసర్పంచ్ చుక్కరాము నాయుడు, కన్నూరు వెంకటరమణ, పైల పోతినాయుడు (పెద్దింటి), రెడ్డిశ్రీను వాసురావు, పైలరామచంద్రరావు,బండారు రామారావు, పైలహరేష్, చీపురు పల్లి సన్యాశిరావు, గొరపూటి అయ్యబాబుతథితర్లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరము ఏర్పాటు చేసినఅన్న సమారాధనకు భక్తులు వద్ద నుండి విశేషస్పందన లభించింది. సుమారు 1500మందికిపైగా భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొని అమ్మవారి ప్రసాదమును స్వీకరించారు. అనంతరము సాయం త్రము ఏర్పాటు చేసిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో ఆకట్టుకున్నాయి.

### ఆరోగ్య ప్రదాయని బాదం

విశాఖపట్నం : బాదం ఆరోగ్య ప్రదాయనిగా పనిచేస్తుందని, ప్రతి రోజు ఆహారంగా తీసుకోవడంవలన అధిక బరువుకు చెక్ పెట్టవచ్చని తద్వారా అనేక రోగాల నుంచి విముక్తి సాధించవచ్చని ఆహార నిపుణురాలు రితికా సమద్దార్ అన్నారు. ఏప్రిల్ 7వతేదీన ప్రపంచఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గుండె వ్యాధులు, డయాబెటిక్ తదితర సమస్యలకు ప్రధాన కారణం అధిక బరువేనని పేర్కొన్నారు. ప్రతి రోజు బాదంగింజలుతినడం వలన గుండెపోటు నివారించవచ్చునన్నారు.

**CHANGE OF NAME**
I VENNELA APPALA NAIDU
Son of Late
KITHAM NAIDU
hereby notify that my
surname is
VENNALA APPALA NAIDU
aged 42 years;
Residing at D.No.3-31,
Nunaparthi
Atchutapuram Mandalam,
Visakhapatnam -531020
has changed my surname to
VENNELA APPALA NAIDU
Vide affidavit, dated
04-04-2019, Notary by M.Janak,
L.B.Towers,Opp.Century Club,
Visakhapatnam-530002.

### ఖాళీల భర్తీలు పారదర్శకంగా వుంటాయి: డిఎంహెచ్

విజయనగరం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో భర్తీ చేస్తున్న ఉద్యోగాలు స్టిఫ్‌నర్స్, ఆరోగ్య కార్యకర్త ఇతర ఖాళీలు పూర్తి పారదర్శకంగా నియమించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. ఈ నియాకల్లో ఎటువంటి ప్రలోభాలు ఉండవని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరుగుతాయని, తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.
I.A.110/2019 and O.S. 66/2019
Between :
Gara Suseela & Anr ...Petitioners/Plaintiffs
And
Adari Manga & 2 Others ...Respondents/Defendants
**NOTICE**
To
R2/D2 : Polamarasetti Srinivasa rao,
S/o.Late Venkata Rao, Hindu, 44 years,
R/at D.No.22-101-10, Dayal Nagar,
Pedagantyada, Gajuwaka, Visakhapatnam.
R3/D3 : Polamarasetti Modeswari
W/o.Srinivasa Rao, Hindu, 33 years, Rest-do-
Please take notice that the above named Petitioners/Plaintiffs instituted the above IA and suit against you and the same stands posted to **16-04-2019** for your appearance, on that day at **10-30 A.M.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.
Gara Suseela
Advocate
Visakhapatnam.
Cell : 9247868568

# మోడల్ కోడ్‌ను ఖచ్చితంగా అమలుచేయాలి





యానాం : పుదుచ్చేరి పార్లమెంటు ఎన్నికలలో పోలీసు ఉద్యోగులు అప్రమత్తంగా వుంటూ మోడల్ కోడ్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని పుదుచ్చేరి ఐజిపి సురేంద్రకుమార్ యాదవ్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో యానాంలోని శాంతిభద్రతలకు పరిశీలించేందుకు పుదుచ్చేరి నుండి కోడ్ మార్గంలో బయలుదేరిన ఐజిపి యానాం చేరుకున్నారు. వెంటనే ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి యానాం పరిపాలనాధికారి శివరాజ్ మీనా, ఎస్‌పి రచనాసింగ్‌లతో కలసి పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించేటప్పుడు పక్షపాతం లేకుండా శాంతి భద్రతలను కాపాడాలన్నారు. కొందరు ఉద్యోగులు ఒక పక్క పనిచేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని పనితీరును మార్చుకోవాలన్నారు. పోలీసులంతా గతంలో ఎన్నికల విధులు నిర్వహించినవారే అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి, తనిఖీలు తదితర అంశాలపై చర్చించారు. శుక్రవారం యానాం పోలీస్ స్టేషన్‌లో పలు విభాగాలను పరిశీలించారు. నియోజకవర్గంలోని సమస్యాత్మక ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకుని తీసుకోవలసిన అంశంపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఆర్.భక్తవత్సలం, ఎస్‌ఐలు సురేష్, శేరు నూకరాజు, బడుగు కనకారావు, బడుగు హిల్పన్స్‌రాజు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

10 కంపెనీల పారా మిలటరీ బలగాలు : పుదుచ్చేరి పార్లమెంటుకు ఈనెల 18న జరగనున్న ఎన్నికలలో విధి నిర్వహణకు 10 కంపెనీల పారామిలటరీ దళాలను వినియోగించనున్నట్లు పుదుచ్చేరి ఐజిపి సురేంద్రకుమార్ యాదవ్ తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఏడు పారామిలటరీ కంపెనీలను మాత్రమే విధులకు ఉపయోగించుకున్నారు. యానాం ప్రశాంతమైన నియోజకవర్గమని ఎలాంటి అల్లర్లు జరగకుండా ఎన్నికలు సజావుగా పూర్తి చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

# సుపరిపాలన జగన్‌కే సాధ్యం



ప్రచారం చేస్తున్న ద్రోణంరాజు శ్రీనివాసరావు

విశాఖపట్నం : సుపరిపాలన జగన్‌కే సాధ్యం అని ద్రోణంరాజు అన్నారు. శుక్రవారం 22వ వార్డు రెల్లివీధి అంబేద్కర్ విగ్రహం నుండి సాయంత్రం 25వ వార్డు రాణి విగ్రహం నుండి దక్షిణ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ రెండు సార్లు ఈ నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా గెలిపించారని, వారి ఆశీస్సులు ఉన్నంతకాలం ఈ నియోజకవర్గంలో ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని అన్నారు.

నేను శాసన సభ్యుడిగా నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించానన్నారు. అప్పుడు నా హయాంలో తప్ప ఇంతవరకు నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధి కానరావడం లేదని చెప్పారు. గతంలో నేను చేసిన అభివృద్ధిని చూసి నన్ను మరోసారి గెలిపించాలని కోరారు.

ఈయనతోపాటు వైసీపీ నాయకులు కోలా గురువులు, మాజీ కార్పొరేటర్లు, వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

**: ఎంపీ అభ్యర్థి ఆనంద్‌కుమార్, ఎమ్మెల్యే పంచకర్ల**



యలమంచిలి : సంక్షేమ పథకాలలో ప్రజలకు న్యాయం జరగాలంటే మర్ల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు వలనే ఇది సాధ్యం అవుతుందని అనకాపల్లి ఎంపీ ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు యలమంచిలి మున్సిపాలిటి పరిధిలో 21, 22, 23 మరియు 24వ వార్డులలో రోడ్డు షోలో పాల్గొన్న ఆనంద్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారిలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా ఆంధ్రాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకలు నిర్వహించి పేదవాలను సంపన్నులుగా చేసిన గనత ఒక్క చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అందుకే ఈ ఎన్నికలో ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి మర్ల ముఖ్యమంత్రిగా చంద్రబాబునే గెలిపించుకొంటే ఇప్పుడు ఉన్న సంక్షేమ పథకాలు కన్నా రెట్టింపు పదకాలను పొందవచ్చని ఓటరులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కొఠారు సాంబ, మండల కాపు సంఘ అధ్యక్షులు నగిరెడ్డి శ్రీను, కొఠారు శ్రీరాములనాయుడు, నగిరెడ్డి కాసులు, పట్టణ పార్టీ కార్యదర్శి పిట్టా శ్రీను, ఆడారి వెంకట్, గొర్లె నానాజీ, పెయ్యల రామకృష్ణ, మజ్జి వీరబాబు, కౌన్సిలరులు కొడుగుడు రాజేశ్వరి, వోమ్మి గోవింద్, వాటర్ ప్లాంట్ రెడ్డి, కన్నకరాజు, బొద్దపు రమణ, జెరిపోతుల అప్పారావు, సుందరపు బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు బాబు జగజీవన్‌రామ్

**ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు**



కంచరపాలెం : నేటి తరానికి ఆదర్శప్రాయుడు బాబు జగజీవన్ రామ్ అని వైసీపీ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు . ఈమేరకు 112వ జయంతి పురష్కరించుకొని జీవీఎంసీ 35 వ వార్డు పరిధి కప్పరాడ ప్రాంతంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన జగజీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు బాబు జగజీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆయన సమాజంలోని రుగ్మతలను రూపుమాప టానికి, ఉన్నత స్థితికి ఎదగటానికి తను అభ్యసించిన విద్యే కారణమన్నారు. ఆయన అడుగు జాడల్లో పయనిస్తూ నేటి విద్యార్థులు, యువత భావిభారతానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు కృషి చేసిన మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.దేశ ఉప ప్రదానిగా పేద ప్రజల అభ్యున్నతికి ఆయన కృషి చేశారన్నారు. పేదల ప్రతినిదిగా దేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన ఎప్పటికి అందరికి స్ఫూర్తిగా నిలుస్తా రన్నారు. కార్యక్రమంలో స్థానికులు మహిళలు శ్రీ గౌరీ సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీకి ఎంతకు అమ్ముడు పోయావ్

**జనసేన సేవా దళ సభ్యులు**

అచ్యుతాపురం : టీడీపికి శెట్టి చిరంజీవి అమ్ముడుపోయి నిజాయితీగల సుందరపు విజయ కుమార్ ను విమర్శించడం అన్యాయమని జనసేన సేవా దళ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యలయంలో జనసేన సేవా దళ సభ్యులు ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జనసేన అభ్యర్థి సుందరపు పై శెట్టి చిరంజీవి తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. చిరంజీవి వల్ల జనసేన పార్టీకి ఎటువంటి ఉపయోగం లేదన్నారు. తప్పుడు ప్రచారాలు చేసేవారికి జనసైనికులు తగినబుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో జనసేన సేవా దళ సభ్యులు చొప్ప శ్రీను,పెంటకోట స్వరూప్,ఉరిటి నానాజీ,కాళ్ళ చంద్రమోహన్, కొటారు బాబ్జి తదితరులు ఉన్నారు.

# ప్రతిష్టాత్మకంగా మారిన పెద్దాపురం ఎమ్మెల్యే ఎన్నిక

## పద్మవ్యూహంలో ఓటర్లు




పెద్దాపురం : నియోజకవర్గంలో 2లక్షల 3వేల ఓట్లు నమోదైనవి. ఇంతవరకు ఈ నియోజకవర్గం నుండి 16 మంది శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో తెలుగుదేశం, వైయస్‌ఆర్‌సీపీ, జనసేన, బీజేపీ/కాంగ్రెస్ తదితర పదిపార్టీలు పోటీలో ఉన్నాయి. ప్రధానంగా అధికార పార్టీ తెలుగుదేశం, ప్రతిపక్ష ప్రధాన పార్టీ వైయస్‌ఆర్‌సీపీ, జనసేన పార్టీల మధ్యనే ప్రధాన పోటీ నెలకొన్నది. అయితే జనసేన, పవన్‌పార్టీ వలన ఏ పార్టీకి నష్టం, ఏ పార్టీకి లాభం అన్నదే ప్రస్తుతం ప్రధాన చర్చ. 5 సం॥ల కాలంలో 600 కోట్లతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పనులు అమలు చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఉన్నత స్థానంలో నిలిపిన తమనే తిరిగి ఎన్నుకోవాలని అధికార పార్టీ అభ్యర్థి చినరాజప్ప తన ప్రచారంలో ప్రజలను కోరుతున్నారు. ప్రజలు కూడ చినరాజప్పను మరల గెలిపిస్తే మరింత అభివృద్ధికి అవకాశం ఉండవచ్చునని అంటున్నారు. వైయస్‌ఆర్‌సీపీ తరపున తోటవాణి స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయనేత గాలి రామారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో విసృతంగా ప్రచారం చేస్తున్నారు.అయితే గత నాలుగున్నర సం॥లు పార్టీ కోఆర్డినేటర్‌గా వున్న తోట సుబ్బారావు నాయుడిని తొలగించడం, అతని స్థానంలో దవులూరి దొరబాబుని జగన్‌ని నియమించడం, అనంతరం అతి తక్కువ సమయంలో దొరబాబుని తొలగించి, తోటవాణికి పార్టీ టిక్కెట్టు కేటాయించడం, పార్టీలో చర్చనీయాంశంగా మారింది. దానికి తోడు నాలుగున్నర సం॥లు కోఆర్డినేటర్‌గా వున్న తోట సుబ్బారావునాయుడు తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ ప్రచారానికి చినరాజప్పతో తిరగడం వైయస్‌ఆర్‌సీపీలో కొంత అసంతృప్తి నెలకొని వున్నది. పార్టీ టిక్కెట్టు పొందిన నాటి నుండి తోటవాణి పెద్దాపురం ప్రజలలో ప్రచారం చేస్తూ వైయస్‌ఆర్‌సీపీని గెలిపించమని కోరుతున్నారు. పవన్‌కల్యాణ్ పార్టీ జనసేన తరపున తుమ్మల రామస్వామి (బాబు) నియోజకవర్గంలో విసృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రస్తుత రాజకీయాలలో మార్పు తెచ్చి, స్వచ్ఛమైన పరిపాలన జనసేన వల్లనే సాధ్యమని ప్రచారం చేస్తున్నారు. ఇక బీజేపీ తరపున యార్లగడ్డ రాంకుమార్, కాంగ్రెస్ తరపున తుమ్మల దొరబాబు, మిగిలిన మరికొంతమంది పోటీలో వున్నారు. అయితే ప్రస్తుతం ప్రధానమైన విషయం జనసేన పార్టీకి రెండు ప్రధాన పార్టీలు ఏ పార్టీ ఓట్లు చీల్చగలదన్నది ఓటర్లకు ప్రధానమైన చర్చ. 2014లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోటీ చేసిన తెలుగుదేశం అధికారంలోకి రావడం జరిగింది. అప్పుడు వైయస్‌ఆర్‌సీపీ ఒంటరిగానే పోటీ చేసింది. ప్రస్తుతం తెలుగుదేశం, వైయస్‌ఆర్‌సీపీ, జనసేన పార్టీలు ఎవరికి వారు ఒంటరిగా పోటీలో ఉన్న నేపథ్యంలో జనసేన తెలుగుశం ఓట్లు కొల్లగడతుందని, వైయస్‌ఆర్‌సీపీ అంటుంటే కాదు వైయస్‌ఆర్‌సీపీ యువజన ఓట్లు జనసేన తీసుకుంటాదని తెలుగుదేశం వారు అంటున్నారు.

ఈ సందిగ్దంలో పెద్దాపురంలో ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారోనని, ప్రలోభాలకు ఆకర్షితులైతారని, కులాలకు బంధువులకు అవకాశం ఇస్తారని, మరికొందరు చర్చలు కొనసాగిస్తున్న నేపథ్యంలో పెద్దాపురం ఓటర్లలో ఏ పార్టీని ఆహ్వానించాలన్న చర్చ కొనసాగుతుంది.

# బీసీల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**బొట్టా పరదేశి యాదవ్**



విశాఖపట్నం : బీసీల సంక్షేమానికి..ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఎంతో కృషి చేశారని 20వ వార్డు అధ్యక్షులు బొట్టా పరదేశి యాదవ్ అన్నారు. బీసీల సమస్యలు పరిష్కరించేందుకు ఆయన ఎంతగానో శ్రమిస్తారని వెల్లడించారు. బీసీల సమస్యల పై అసెంబ్లీలో కూడా మాట్లాడాతారని.. గుర్తు చేశారు. ప్రకటించారు. విశాఖ దక్షిణ 20వ వార్డు, పందిమెట్ట, ఊటగడ్డ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, యువత ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. దక్షిణం లోని నిరుపేదలకు సొంత గూడు అందించేందుకు..ముదపాక, ఎస్సార్ నగర్లో 15 వేల ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికే అధిక శాతం మందికి ఇళులు అందించడం జరిగిందన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్, సింగల్ బెడ్ రూమ్ గృహాలు అందజేస్తామని వెల్లడించారు. ఇప్పటికే డీడీలు చెల్లించి వారికి ఎన్నికలయ్యాక గృహాలు అందించడం జరుగుతుందన్నారు.

# జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివి

## - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



విశాఖపట్నం : బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. 35వ వార్డులోని గౌరీ పరమేశ్వరి సేవా సంఘం ఆధ్వర్యంలో కప్పరాడ, కంచరపాలెం మెట్టు, కంచరపాలెం ఆటో స్టాండ్ తదితర ప్రాంతాల్లో జరిగిన జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగ్జీవన్‌రాం విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రాం సేవల్ని కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసింది గతంలో వైఎస్సారేనన్నారు. ఆయన బాటలో నడుస్తోన్న తమ పార్టీ అధినేత జగన్‌ను సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఘన విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన కొత్త అమావాస్య సందర్భంగా సమీపంలోని అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. భక్తులకు మజ్జిగ పంపిణీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు అధ్యక్షుడు కట్టమూరి సతీష్, స్థానిక నేతలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా 30 రోజుల మహాయాగం



గాజువాక:గాజువాక కణితి రోడ్డు ప్రశాంతినగర్ లోని శ్రీ మహాగణపతివల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర నాగ మల్లేశ్వర సహిత ప్రసన్న దుర్గాదేవి ఆలయంలో నెల రోజుల పాటు మహాయాగ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు దిగుమర్తి మృత్యుంజయ శర్మ తెలిపారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో ప్రసన్న దుర్గాదేవి ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా యాగ నిర్వాహకులు,ఆలయ అర్చ కులు మృత్యుంజయ శర్మ మాట్లా డుతూ లోకాకల్యాణార్థం ప్రజల సంపూర్ణ ఆరోగ్యసిద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 6వతేదీన ఉగాది పర్వదినం సందర్భంగా ప్రారంబించే యాగం మే 4 తేదీవరకు వరకు కొనసాగు తుందని తెలిపారు. సమాజహి తార్థం చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భాగంగా యాగం వివరాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ట్రస్ట్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



కాట్రేనికోన : జరగబోయే ఎన్నికులు సందర్భంగా అమలాపురం సంజూ ముమ్మిడివరం ci కాట్రేనికోన si సుభాకర్ బలుసుతిప్పగ్రామంలో తమ ఓటు హక్కు స్వెచగా వినియోగించు కోవాలని ప్రజలందరికీ తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా జరిపించాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుం టామని చెప్పారు. ప్రజలు తమ ఓటు ను నిర్భయంగా వేయాలని సూచించారు.

# ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి

రోలుగుంట : రోలుగుంట మండల కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాబుజగజ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుఅర్పించారు. ఈ కెవిపిఎస్ నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రామ్ భారతదేశంలో స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి జైలు జీవితాన్ని గడిపిన వ్యక్తి అన్నారు. నెహ్రూ ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారన్నారు. దేశానికి ఉపప్రధానిగా సేవలు అందించారని కొనియాడారు. అంతేకాకుండా వెనకబడిన వర్గాల కోసం వాళ్ల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. ఆయన సేవలో ఆదర్శంగా తీసుకొని యువతీ యువకులు మంచి సమాజం నిర్మాణం కోసం సమానత్వం కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, శివ, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయంగా 'వెబ్ కాస్టింగ్' రిటర్నింగ్ అధికారి ఆర్ గోవిందరావు



నర్సీపట్నం : ఓటింగ్ జరిగే సమయంలో వెబ్ కాస్టింగ్ నిరంతరాయంగా కొనసాగాలని నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్.గోవిందరావు వెబ్ ఆపరేటర్లను ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లోను వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రశాంతంగా, పారదర్శకంగా పోలింగ్ నిర్వహించేందుకు వెబ్ కాస్టింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఓటింగు, ఇతర పరిస్థితులను ప్రత్యక్షంగా వీడియో ద్వారా పరిశీలించే అవకాశం ఉందన్నారు. సబ్కలెక్టర్ కార్యాలయంలో మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేశామని అక్కడనుండి నియోజకవర్గం లోని పోలింగ్ సరళి, పరిస్థితులను గమనిస్తారని చెప్పారు. పోలింగ్ మాత్రమే కాకుండా పోలింగ్ కేంద్రంలో ఏమైనా అభ్యంతకర పరిస్థితులను చూసినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. కాబట్టి ల్యాప్టాప్లు, వెబ్ కెమెరాలు అమర్చి ముందుగా 9వ తేదీన ట్రైల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వెబ్ కాస్టింగ్ కోఆర్డినేటర్ ఎ. అప్పలనాయుడు, టిఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అమ్ముకోవద్దు పసువుతో సమానం కావద్దు

గొలుగొండ: ఓటును అమ్ముకోవద్దు పశువుతో సమానం కావొద్దు అంటూ ఎ ఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, కరపత్రాలు ముద్రించి గ్రామం గ్రామం తిరుగుతూ అందరికీ పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ప్రభుత్వాన్ని నిలబెట్టడానికి సామాన్య మానవునికి రాజ్యాంగం ఇచ్చిన హక్కే ఓటన్నారు. పవిత్రమైన ఓటును ప్రలోభాలకు లంగి ఓటు విలువను దిగజార్చే వద్దని ఆయన కోరారు. ప్రతి ఒక్కరికి ఓటు విలువ పై అవగాహన కల్పించేందుకు ఈ కరపత్రాలను పంపిణీ చేస్తున్నాని ఆయన తెలిపారు.

# మైనార్టీ సంక్షేమమే వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## విశాఖ వైయస్సార్ సీపీ అభ్యర్థి ఎం వీ వీ



జగదాంబ : వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం పక్ష పాతి అని ఆ పార్టీ విశాఖ లోక్ సభ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ అన్నారు. జగదంబ దరి మక్కా మస్జిద్ లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో ఆయన మాట్లాడారు.

నవరత్నాల లో భాగంగా మౌజన్ లకు 5 వేలు, ఇమాం మతగురువులకు నెలకి రు.10వేలు ఇస్తామన్న విషయాన్నీ ఆయన ప్రస్తావించారు. అలాగే ఇప్పటికే తమ అధినేత ప్రకటించిన వై ఎస్ ఆర్ చేయూత పథకం ద్వారా ...45 సంవత్సరాలు పైబడి ఉన్న ప్రతి ముస్లిం సోదరికి సంవత్సరానికి రు.15 వేలు ఇస్తామన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భం గా పలువురు ముస్లిం సోదరులు తమ ఆరాధ్య దైవాన్ని ప్రార్ధించి ఎం వి వి కు విజయం చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షులు మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్. జి. ఓ లకు పూర్తి సహకారం అందిస్తా

## విశాఖ ఎం.పీ అభ్యర్థి ఎంవీవీ



జగదాంబ : కే జి హెచ్ లో హెచ్.ఐ.వి భాదితుల కు పూర్తి స్థాయి చికిత్స అందించే విదంగా తాము కృషి చేస్తామని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ లోక్ సభ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ అన్నారు. రాంనగర్ దరి ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎన్ జి వో సంస్థ తన సేవలను విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ....సొంత భవనం అవసరమన్న ఎం వి వి అందుకు తగ్గట్టు సొంత భవన నిర్మాణానికి సహకారం అందిస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం లో సేవలు అందిస్తున్న పలు స్వచ్చంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాట్రేనికోన లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ప్రచారం

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో శుక్రవారం మాజీ సర్పంచ్ తాతాజీబాబు ఆధ్వర్యంలో గేటు సెంటర్ పరిధిలోని, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమకు ఎన్నికల్లో ప్రచారం అనుకూలంగా ఉందని తమకు గెలుపే లక్ష్యం అని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు తెలిపారు.

ఈకార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు నల్లా నరసింహమూర్తి, గిడ్ల శ్రీనివాస్, శాంతి సుధ, నడింపల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత ప్రచారం చేస్తున్న స్వతంత్ర్య అభ్యర్థి

## - మాజీ ఎంఎల్ఏ అల్లుభానుమతి - కప్పు సాసర్ గుర్తుతో జోరుగా ప్రచారం



మాడుగుల: మాజీ ఎంఎల్ఏ అల్లు భానుమతి ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఎన్నికల సంఘం కేటాయించిన కప్పు సాసర్ గుర్తుతో ఆమె విస్తృతంగా ప్రచారం జరుపుతున్నారు. శు క్రవారం ఉదయం తన నివాసంలో తన నియోజకవర్గ ప్రజలకు చేసే సంక్షేమ, అభివృద్ధికి సంబంధించిన ప్రాచార పత్రాన్ని ఆమె విడుదల చేశారు. దీనిలో భాగంగా నియోజకవర్గం పరిధిలోని రిజర్వాయర్ల ఆధునీకరణ, అభివృద్ధి చేయడం, ప్రతీ మండలంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేసే దిశగా కృషిచేస్తానని పేర్కొన్నారు. ఆనందపురం, దేవరాపల్లి రహదారి విస్తరణ, రైతులను ప్రోత్సహిస్తూ నర్సరీల ఏర్పాటు, వాణిజ్య పంటలకు ప్రోత్సాహం అందించే దిశగా కృషిచేస్తామన్నారు.

**గ్రామాలలో ప్రచారం....**

నియోజకవర్గంలోని దేవరాపల్లి, కోటపాడు, మాడుగుల, చీడికాడ మండలాలలో ప్రతీ గ్రామంలో విస్తృత ప్రచారం జరుపుతున్నారు. ఓటర్లను స్వయంగా కలిసి ఓటును అభ్యర్థిస్తున్నారు. శాసన సభ ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు.

**వెన్నుదన్నుగా నిలుస్తున్న యువత...**

తన మనుమడు యర్రా రఘురాజ్‌తో ఏర్పాటైన యువ బృందం శ్రీమతి అల్లుభానుమతి విజయానికి నిరంతరం కృషిచేస్తున్నారు. ప్రతీ ఓటరును చేరుకుంటూ అల్లుభానుమతి గారిని మరో పర్యాయం శాసన సభకు పంపాలని కోరుతున్నారు. మహిళలు,గ్రామీణుల నుంచి దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. తమకు సుపరిచితులు, సేవానిరతి కలిగిన అల్లుభానుమతిని తప్పనిసరిగా గెలిపిస్తామని స్వచ్ఛందంగా గ్రామస్తులు సంఘీభావాలు ప్రకటిస్తున్నారు.

**సేవలతో చేరువ...**

గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఆమె ఎప్పుడూ చేరువగానే ఉన్నారు. గ్రామాలు, మండలాలలో విస్తృతంగా ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించి పేదలకు ప్రత్యక్షంగా సేవచేస్తున్నారు. మహిళలు స్వయంకృషితో అభివృద్ధి చెందాలనే సిద్ధాంతంతో మహిళల వికాసానికి ఎన్నో విధాలుగా తోడ్పాటును అందించారు. పేదల అభ్యున్నతికి కాంక్షిస్తూ దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలను తన స్వస్థలమైన మాడుగుల నియోజకవర్గం పరిధిలో విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

**జోరుగా ప్రచారం...**

అల్లుభానుమతి తనకున్న విస్తృత పరిచయాలతో జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. ప్రతీ మండలంలోని గ్రామాలలో భారీగా ప్రచారం చేస్తున్నారు. తనదైన శైలిలో ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. తన అపార అనుభవం, ప్రతీ గ్రామంలో తనకున్న అభిమానులు, పరిచయస్తులు సహకారంతో విస్తృత స్థాయిలో ప్రచారం సాగిస్తున్నారు. అల్లు భానుమతి మంచితనం, గతంలో చేసిన పదవులు, జరిపిన అభివృద్ధితో ఆమె మంచి పేరు సంపాదించారు. ప్రస్తుతం ఆమె మంచితనం, హుందాతనం, నిరాండంబరత వంటి లక్షణాలు ప్రజల్లో ఆమె పట్ల ఆదరణకు కారణమవుతున్నాయి.

# మహా సేన మద్దతు వైకాపాకే



సిరిపురం : ఉభయ తెలుగు రాష్ట్రాల లో బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీ ల హక్కుల పరిరక్షణకై పోరాడుతున్న మహాసేన 2019 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కు సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్టు మహాసేన వ్యవస్థాపకులు సరిపేళ్ళ రాజేష్ అన్నారు. విశాఖపట్నం రామా టాకీస్ దరి ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. ఎస్.సి, ఎస్.టి , బి.సి , క్రైస్తవ , ముస్లిం మైనారిటీ ల అభ్యున్నతికి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఇదే విషయం పై పార్టీ అధినేత జగన్ ఇచ్చిన స్పష్టమైన హామీని తాము విశ్వసించామన్నారు.ఈ నేపధ్యంలో తాము పార్టీ విజయానికి 13 జిల్లాలలో 175 నియోజక వర్గాల్లో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గడిచిన 5 సంవత్సరాల్లో చంద్రబాబు ప్రభుత్వం బడుగు, బలహీన,మైనారిటీ వర్గాలపై అనేక దాడులూ, వేలివేతలు జరుగుతున్నా, ఏనాడూ ఆయా విషయాలపై చర్యలు చేపట్టలేదని ఎద్దేవాచేశారు. పైగా దాడులు చేసిన వారిని ప్రోత్సాహించేటట్టు ప్రభుత్వ చర్యలు ఉన్నాయని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రిని చేసేధృడ సంకల్పంతో మహాసేన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిరంగి రత్నకుమారి తో పాటు పలువురు మహాసేన సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే నా పరిపాలన : పెద్దిరెడ్ల నానాజీ



ములగాడ: చిన్నతనం నుండి నా జీవితమంతా ప్రజల సేవకే అంకితం చేస్తూ ప్రతి ఒక్క కష్టాల్లో సుఖాలలో పాలు పంచుకుంటూ ప్రజా శ్రేయస్సే నా ధ్యేయంగా వరకు ప్రజలు మన్ననలు పొందుతున్న పెద్దిరెడ్ల నానాజీ ప్రజల యొక్క కష్టాలను అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకుని పశ్చిమ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి పోటీ చేస్తున్నాను ఇందులో భాగంగా జీవీఎంసీ 48 వ వార్డు పరిధిలో శ్రీహరిపురం మల్కాపురం ప్రాంతాల్లో నానాజీ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు ఆయన ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని నానాజీ ప్రవేశపెట్టిన ఆశయాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కష్టాలను ఇప్పటి వరకు అన్నింటిలో పాలుపంచుకుంటానని వారి కష్టాలను నేరుగా తీర్చాలంటే నేను అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని దీనికి మీ అందరూ సహకరించాలని ప్రజలకు ఎటువంటి ఉన్న ఆ సమస్యలు న్యాయం జరిగేంత వరకు పోరాడుతానని అన్నారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు గుర్తులు గ్యాస్ సిలిండర్ పై వేసి స్వతంత్ర అభ్యర్థిగా నన్ను విజయం తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో రామ లక్ష్మి సత్యనారాయణ ప్రభాకర్ మంజు వాసు పాల్గొన్నారు

# టీడీపీ బాబు సొంత పార్టీ కాదు

- ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి పార్టీని ఆక్రమించుకున్నారు
- విలువలతో కూడిన వ్యక్తి జగన్
- వైకాపా ఎన్నికల ప్రచారంలో మంచు మోహన్‌బాబు



ఆరిలోవ : తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకు ఎటువంటి సంబంధం లేదని, సినీనటుడు, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పార్లమెంటరీ పరిధిలో మోహన్‌బాబు పలు సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా తూర్పు నియోజకవర్గం ఆరిలోవ రెండవ వార్డులో మోహన్ బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చాలా మంచి వ్యక్తి, మనసున్న వ్యక్తి అని ఆయన అన్నారు చంద్రబాబునాయుడు పిల్లనిచ్చిన మామను చంపి పార్టీని దొంగిలించారని ఆయనకు సొంత పార్టీ లేదని ఆయన విమర్శించారు. కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మాత్రమే అని ఆయన తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా అక్కరమాని విజయనిర్మలను మరియు విశాఖ పార్లమెంట్ సభ్యునిగా ఎంవివి సత్యనారాయణ గారిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటరు మహాశయలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇద్దరు వ్యక్తులు స్థానిక సమస్యలపై పనిచేస్తారని, పని చేయని యెడల తాము స్వయంగా చెప్పవచ్చని తను జగన్మోహన్ రెడ్డికి చెబుతాం అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులుకి కనీసం అసెంబ్లీలో మాట్లాడే అనుభవం కూడా లేదని, కనుక స్థానిక సమస్యలపై అవగాహన ఉన్నటువంటి మహిళా నాయకురాలిని మనం అసెంబ్లీకి పంపితే కచ్చితంగా తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా విశాఖపట్నం అభివృద్ధి చెందాలంటే ఎంవీవీ సత్యనారాయణను ఎంపీగా మనం ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా అవసరం ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి అక్రమాని విజయనిర్మల మాట్లాడుతూ నన్ను ఒకసారి అసెంబ్లీకి పంపితే కచ్చితంగా పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగే విధంగా నేను పరిపాలన అందిస్తానని లేకపోతే నన్ను ప్రశ్నించండి అని ఆమె అన్నారు అదేవిధంగా నేను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ప్రతి సమస్యకు పరిష్కారం ప్రయత్నిస్తానని ఆరిలోవ ప్రాంతానికి గోదావరి జలాలను మరియు, ముడసర్లోవ రిజర్వాయర్‌లో పూడికలు తీసేందుకు కృషి చేస్తానని, కచ్చితంగా ప్రతి ఒక్కరికి తాగు నీరు అందించే దిశగా నేను ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో యంపీ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ కనీసం స్థానిక సమస్యలపై అవగాహన లేనటువంటి నాయకులు ఈరోజు ఎంపీ పదవికి పోటీ పడటం చాలా విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రెండవ అధ్యక్షుడు గొలగాని శ్రీను, వార్డు అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి ఆశీస్సులుంటే అంతా శుభమే

- వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థులు మళ్ళా, అదీప్‌రాజ్ - పీఠప్రాంగణ దేవతలకు
- ప్రత్యేక పూజలు - అభ్యర్థులను ఆశీర్వదించిన శ్రీచరణులు



విశాఖపట్నం : జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని వై.ఎస్. ఆర్.సి.పి పార్టీ తరపున విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా పోటీచేస్తున్న మళ్ళా విజయప్రసాద్ మరియు వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ తరపున పెందుర్తి నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా పోటీచేస్తున్న అన్నంరెడ్డి అదీప్‌రాజ్ దర్శించుకొని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠప్రాంగణంలో గల శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి, మేధాదక్షిణామూర్తికి, దాసాంజనేయస్వామివారికి మరియు వల్లీదేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర పీఠాధిపతి శ్రీ బాలస్వామి పాల్గొన్నారు.

నేటి ఉదయం రాజశ్యామలా అలయంలో పంచాంగ శ్రవణం

నేటి ఉదయం 9గంటలకు నూతన సంవత్సరం సందర్భముగా శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి శిలాదేవాలయ ప్రాంగణంలో ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు.

ఈ సందర్భముగా శ్రీ పంతులు రామలింగశర్మచే పంచాంగ శ్రవణం జరుగును. అనంతరం శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు ప్రత్యేకముగా అలంకరించిన వెండి కవచముతో భక్తులకు దర్శనమియనున్నారు. కావున భక్తులందరు పాల్గొని పూజ్యస్వామివారి ఆశీస్సులు మరియు శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల ఆశీస్సులుతో పాటుగా శ్రీ శారదాపీఠం పంచాంగము మరియు తీర్థప్రసాదాలు స్వీకరించగలరు.

# ఎన్నికల ప్రచారంలో జోరందుకున్న ముత్తంశెట్టి



- భీమిలీలో కేడర్ కోల్పోయిన తెలుగుదేశం పార్టీ
- నియోజకవర్గ ప్రజల గుండెల్లో అవంతి ముద్ర
- టీడీపీ ప్రచారంలో జనం కొరత
- దూసుకుపోతున్న అవంతి
- ఎక్కడ చూసినా అవంతి సభల్లో జన ప్రభంజనమే
- అవంతి గూటికి భారీగా చేరికలు

భీమునిపట్నం : విశాఖ జిల్లాలో టీడీపీ కచ్చితంగా గెలిచే సీటు ఏది అంటే ఠక్కున చెప్పేది భీమునిపట్నం అని,అక్కడ సైకిల్ జోరు అలా ఇలా కాదు మెజారిటీలు కూడా పాతిక ముప్పయి వేలకు పై చిలుకు ఎపుడూ వస్తాయి.తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అయిన తరువాత ఇప్పటికి ఎనిమిది సార్లు ఎన్నికలు వస్తే ఆరు సార్లు టీడీపీ గెలుచుకుంది. ఓడిపోయిన ప్రతీసారి తక్కువ మెజారిటీతోనూ, గెలిచినపుడు బంపర్ మెజారిటీతోనూ టీడీపీ ఇక్కడ ఉంటోంది.అంటే ఈ సీటు ఆ పార్టీకి ఎలాంటిదో ఇట్టే చెప్పొచ్చు. భీమిలీ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రస్తుతం ఆయన విశాఖ ఉత్తరానికి షిఫ్ట్ అయ్యారు.దాంతో భీమిలీకి రాజకీయంగా సీనియర్ నేత అయిన సబ్బం హరిని పార్టీలోకి తీసుకువచ్చి టికెట్ ఇచ్చారు.సబ్బంహరి కాంగ్రెస్ లో తల పండిన నాయకుడు పైగా ఆయన ఒసారి మేయర్,ఎంపీ పదవులు చేసిన నేత.పుట్టింది భీమిలీ కావడంతో స్థానికంగా మంచి పట్టువుంటుందని అనుకున్న తెలుగుదేశం పార్టీ సబ్బంహరికి ఇక్కడ ఎమ్మెల్యే సీటు కట్టబటింది.

అయితే ఇప్పటితరం వారికి సబ్బం హరి అంతగా పరిచయం లేని వారు కావడం పెద్ద మైనస్ గా అయింది,పైగా హరి అందరినీ కలుపుకుని పోయే స్వభావం వున్న వారు కాదు, ఆయనది కాంగ్రెస్ కల్చర్ బోళాగా ఉండడం, పట్టింపులు ఇవన్నీ ఆయనకు ఉన్నాయి. టీడీపీలో ఇపుడు హరి చివరి నిముషంలో టికెట్ తెచ్చుకున్నారు. హరికి భీమిలీలో టీడీపీ శ్రేణులు మనస్పూరిగా పనిచేయడంలేదని గట్టి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మంత్రి గంటా వర్గం వారు అయితే పెద్దగా ఈ వైపు చూడడంలేదని కూడా తెలుస్తోంది.దానికి హరి కూడా కారణంగా చెబుతున్నారు.హరి ఒంటెద్దు పోకడల వల్ల టీడీపీ కేడర్ ని దూరం చేసుకుంటున్నారని అంటున్నారు.2019 లో గంటా శ్రీనివాసరావు ఇక్కడ ఎమ్మెల్యే గా పోటీ చేసి భూకబ్జాలకు పాల్పడరని అనేక ఆరోపణలు రావడంతో తెలుగుదేశం పార్టీ పరువు తీశారని ఇక్కడ ప్రజలే బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు.సమన్వయ కర్తల పేరుతో రోజుకు ఒకరిని పెట్టి భారీగా ప్రభుత్వ భూములు దోచేశారని అంటున్నారు.అందువలన భీమిలీ లో టీడీపీ పార్టీ పై ప్రజలు అసహనం గా ఉన్నారని ఆ పార్టీలో ఉన్న నాయకులే చెబుతున్నారు.

ఈ లోపం వలనే మళ్లీ ఈ నియోజకవర్గం లో మార్పు కోసం వైకాపా పై ఇక్కడ ప్రజలు ఆసక్తి చూపుతున్నారని వైకాపా నాయకులు అంటున్నారు.మధ్యకాలంలోనే వైసీపీని ఆయన బలోపేతం చేశారు. పెద్ద ఎత్తున చేరికలు ఉంటున్నాయి. వార్ వన్ సైడ్ అనిపించేలా అవంతి స్పీడ్ ఉంది. మెజారిటీ ఎంత అన్న దాని మీదనే ఆలోచన అని వైసీపీ నేతలు అంటున్నారంటే వారి ధీమా అర్థమవుతోంది.మరో వైపు తాము గెలిచి తీరుతామని టీడీపీ కూడా గట్టిగా చెబుతోంది.మరో 5 రోజుల్లో ఎన్నికలు పోలింగ్ రావడంతో భీమిలీ కోటాకు ఏ జెండా ఎగురుతుందో చూడాలి మరి.




న.ఆ.డ్ లో సి.ఎం గారు మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధి కి ప్రజలకి తోడు గా ఉంటానని అభయం ఇచ్చారు .. రౌడీ రాజకేయం చేస్తున్న ప్రతి పక్ష నాయకుడు పైన సి.బి.ఐ కేసు లు అరెస్ట్ వారెంట్ లు ఉన్నాయ్ కావున తగిన చర్యలు తీసుకుంటాం అని తెలియ చేసారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలు చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కోంపెల్ల.మూర్తికుచిబోట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు,దేవస్థానం పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల.నెహ్రూ కుటుంబ సభ్యులు మరియ ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

## కనకదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా లలితా సహస్రహోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తొలిపావాంచ వద్ద కొలువైయున్న కనకదుర్గమ్మవారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం లలితా సహస్రహోమం అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 10 గంటలకు పండితులు గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం హోమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.11 గంటలకు పూర్ణహుతి నిర్వహించారు.వేద పండితులు వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏసి ఈరంకి.జగన్నాధరావు,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,ఈవో సీసీ గణపతి తదితరులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలను అర్చకులు కంచిభట్ల.కుమార్, ప్రయాగ.రాంబాబు, అంగర.సతీష్,రవికిరణ్ తదితరులు నిర్వహించారు.

## ఒక్క అవకాశం కల్పించండి గుడివాడ

అనకాపల్లి: ఈసారి ఎన్నికలలో మీ ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సత్యవతి, అసెంబ్లీ అభ్యర్ది గుడివాడ అమర్‌నాథ్‌లకు వేసి తద్వారా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు ఒక్క అవకాశం కల్పించాలని, గుడివాడ అమర్‌నాథ్ ఆయన సతీమణి హిమగౌరీ ఓటర్లను అభ్యర్దించారు. పట్టణంలో 12 వ వార్డులో శుక్రవారం అమర్‌నాథ్ హిమగౌరీలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి , ఒకసారి అవకాశం కల్పించాలని, అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే జరిగే అభివృద్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, ఆళ్ల నాగేశ్వరరావు, పలక రవి, పివి జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగబిల్లిలో టిడిపి, వైసిపి వర్గాలకు వివాదం ఇరువర్గాల పోలీసులకు ఫిర్యాదులు

గొలుగొండ: నర్సింగబిల్లిలో టిడిపి, వైసిపి వర్గాలకు వివాదం చోటు చేసుకున్న సంఘటనపై ఇరువర్గాల ఫిర్యాదులు తమకు అందించినట్లు ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. నర్సింగబిల్లి గ్రామానికి చెందిన రుత్తల మంగ, ఇటంశెట్టి లక్ష్మిలను అదే గ్రామానికి చెందిన మణికంఠ తమ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్ధించగా తమ పార్టీకి ఓటు వేయలేమని ఇద్దరు మహిళలు సమాధానం ఇవ్వడంతో అదే గ్రామానికి చెందిన మాకిరెడ్డి మణికంఠ మహిళ అని చూడకుండా అసభ్యకర పదజాలంతో దూషించాడనే విషయంపై ఫిర్యాదు అందిందన్నారు. అదే గ్రామానికి చెందిన జి.రమణ, మాకిరెడ్డి మణికంఠల మధ్య వివాదం చోటు చేసుకున్నట్లు ఇరువర్గాల నుంచి తమకు ఫిర్యాదులు అందాయన్నారు. దీనిపై పూర్తి విచారణ చేపడతామని తెలిపారు.

## బాబూజీ దళిత జనోద్ధరుడు.....

### విశాఖ వైయస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి ఎంవీవీ



విశాఖ సిటీ : దళితవర్గాల ఆశాజ్యోతి ,సమతావాది శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 112 వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్ లో గల బాబుజి విగ్రహానికి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ లోక్ సభ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ , విశాఖ వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా మాట్లాడిన వారిరువురూ అస్పృశ్యత నివారణ, దళిత జనోద్ధరన ఉద్యమాలతో ఆయన ప్రజారంగ ప్రవేశం చేసిన విషయాన్ని గుర్తు చేసారు. అంచెలు అంచెలు గా పై కి ఎదిగి అర్ధ శతాబ్దానికి పైగా దేశ వ్యవహారాలలో ప్రధాన పాత్ర పోషించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన ఏ పదవి చేపట్టినా సమర్ధ వంతం గా ఆ పదవిని నిర్వహించి న మహానుభావుదన్నారు. అటువంటి మహనీయుని జయంతి ని నేడు జరుపుకోవడం తమ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలూ పాల్గొన్నారు.

## ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్న సీతారం



అనకాపల్లి: అనకాపల్లి అసెంబ్లీ నియోజవర్గం నుంచి గ్యాస్ సిలండరీ గుర్తుతో స్వతంత్ర్య అభ్యర్దిగా పోటీచేస్తున్న కొణతాల సీతారాం ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటు వేసి గెలిపిస్తే తగిన సేవ చేసి రుణం తీర్చుకుంటానని హామీ ఇస్తున్నారు.

ఆయనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు.

ఆయన పర్యటనకు గ్రామాలలో ప్రజలు హారతులు పట్టి స్వాగతం పలుకు తున్నారు. బాణాసంచా కాల్చి, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్తున్నారు.

ఆయన ప్రచారానికి మంచి స్పందన లభిస్తుంది.

## బాబూజగజ్జీవరావుకు పరుచూరి నివాళి



అనకాపల్లి: పట్టణంలోని చోడవరం బస్టాప్ ఎదురుగా ఉన్నబాబూజగజ్జీవనరావు చిత్రపటానికి అనకాపల్లి జనసేన పార్టీ అభ్యర్ది పరుచూరి భాస్కరరావు ఘననివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. బాబూజగజ్జీవనరావు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అమర్‌రహే జగజ్జీవనరావు అంటూ నినాదాలు చేసారు. ఈయనతోపాటు పలువురు కార్యకర్తలు అభిమానులు ఆయనతో పాల్గొన్నారు.

# భీమిలి అభివృద్ధి అవంతితోనే సాధ్యం

- జగన్ వస్తే రాష్ట్రంలో సుస్థిర పరిపాలన
- మహిళల సాధికారతే వైకాపా ధ్యేయం
- అందరకి అందుబాటులో అవంతి
- వేలాది మందితో సినీ నటి జయసుధ ప్రచారం



మధురవాడ/భీమునిపట్నం: మధురవాడ, మహా విశాఖ మధురవాడ 4 , 5 వార్డులలో సినీ నటి జయసుధ సందడి చేసారు వైకాపా తరుపున ఎన్నికల ప్రచారానికి హాజరైన జయసుధ మధురవాడ స్వతంత్రనగర్ కాలనీలో వైకాపా నాయకులు సారథ్యంలో ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస్ (అవంతి) కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులను బల పరిచి ఫ్యాన్ గుర్తు పై తమ అమూల్యమైన వోట్‌ను వేసి గెలిపించాలని అభ్యర్థించారు, తండ్రి ఆశయాలతో ప్రజలకు మెరుగైన పాలన అందించడానికి వస్తున్నా వైసీపీ ని గెలిపించాలని కోరారు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రైతులకు, మహిళలకు, యువతకు భరోసా కల్పిస్తారని అలాగే అవంతి శ్రీనివాస్ మీఅందరికి అందుబాటులో ఉంటారని తెలిపారు.

అనంతరం అవంతి మాట్లాడుతూ గతంలో ఇదే ప్రాంతంలో ఎమ్మెల్యేగ పనిచేసిన అనుభవం ఈ ప్రాంత ప్రజలతో తనకు విడదీయరాని అనుభందం ఉందని అనేక అభివృద్ధి పనులు చేపట్టానని అన్నారు నాకు రాజకీయ ఓనమాలు నేర్పిన భీమిలిని మరింత అభివృద్ధి చేసి ప్రజల మన్నలను పొందుతానని అన్నారు మీతోనే ఉంటా మీలో ఒక్కడిగా ఉంటానన్నారు, నా కోసం ఒక్కరోజు కష్టపడి ఓటేస్తే మీ కోసం ఐదేళ్లు పనిచేస్తానని తెలిపారు, మధురవాడలో ఉన్న అనేక సమస్యల అభివృద్ధికి కృషి చేసి చేస్తానని హామీ ఇచ్చారు,

ఈ కార్యక్రమంలో స్థానిక 4 , 5 , వార్డుల అధ్యక్షులు బొట్టా అప్పలరాజు, పాతిన శ్రీనివాస రావు, మాజీ కార్పొరేటర్ పాతిన హనుమంతరావు, పిళ్ళా సూరిబాబు,పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు,అల్లాడి లింగేశ్వర్ రావు, వాండ్రసి రవి కుమార్, పాతిన ఎల్లాజీ, బగాది లక్ష్మణరావు తాటితూరి సంతోష్ , గుంటబోయిన సంజీవ్ యాదవ్, కుడితి రామారావు, గాదె రోసి రెడ్డి, పిళ్ళా సత్యనారాయణ, పీవీజీ అప్పారావు, వంకాయల మారుతీ ప్రసాద్, పిళ్ళా సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

### మహిళల సాధికారతే వైకాపా ధ్యేయం
### వేలాది మంది మహిళలతో సినీ నటి జయసుధ ప్రచారం

వైస్సార్సీపీ భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు (అవంతి), తన సతీమణి జ్ఞానేశ్వరి మరియు తన కుమార్తె డాక్టర్ ప్రియాంక, చెల్లెలు విజయలక్ష్మి, , చందు రామారావు (ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ చైర్మన్) తో ఎన్నికల ప్రచారంలో భాగంగా తగరపువలసలో మహిళా మీటింగ్ సమావేశం నిర్వహించారు. సుమారు 6,000 మందికి పైగా మహిళలు అవంతి మీద అభిమానంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైస్సార్సీపీ నాయకురాలు, సినీ నటి జయసుధ విచ్చేశారు.

మరియు తన తనయుడు నీహార్, టీవీ యాంకర్ శ్యామల విచ్చేసారు. అవంతి మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించడమే ధ్యేయంగా వైస్సార్సీపీ పార్టీ లక్ష్యం. ప్రతి పేద, బడుగు ప్రజలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఆడపడుచుకీ అందడమే లక్ష్యం. జగన్ అన్న రాగానే నవరత్నాలు పథకాలు అందరికి అందుతాయని చెప్పేరు. సినీ నటులు జయసుధ మాట్లాడుతూ త్వరలోనే రాజన్న రాజ్యం రాబోతుందని ఫ్యాన్ గుర్తుకి వోట్ వేసి జగన్‌ను సీఎం గా చేసి, అవంతి శ్రీనివాస్ భీమిలి ఎంఎల్ఏగా, ఎంవీవీ సత్యనారాయణని , ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ కాథరిన్ ఇన్స్టిట్యూట్ హెడ్ రత్నరాజు వైస్సార్సీపీ పార్టీలోకి చేరారు. అవంతి శ్రీనివాసరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించేరు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ ,జీరు సుజాత, నమో నారాయణమ్మ, ప్రమీల, ప్రసాద్ రెడ్డి మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహానుభావుల జీవితాలను ఆదర్శంగా తీసుకోండి

- బాబు జగ్జీవన్ రావు 112వ జయంతి
- విశాఖ టీడీపి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



విశాఖ సిటీ: భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు కృషి చేసిన మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని టీడీపి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. బాబు జగ్జీవన్ రావు 112వ జయంతి వేడుకల్లో పాల్గోన్న భరత్ విశాఖ బీచ్ రోడ్‌లో విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. దేశ ఉపప్రధానిగా పేద ప్రజల అభ్యున్నతికి ఆయన కృషి చేశారన్నారు. పేదల ప్రతినిధిగా దేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన ఎప్పటికి అందరికీ స్ఫూర్తిగా నిలుస్తారన్నారు.. తరువాత బీచ్ రోడ్‌లోని నేచర్ క్యూర్ ప్రాంగణాన్ని సందర్శించిన భరత్ వారితో కాసేపు ముచ్చటించారు. అక్కడ నిర్వహిస్తున్న సేవల వివరాలను అడిగితెలుసుకున్నారు.. ఈ సందర్భంగా నేచర్ క్యూర్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలకగా బాబు జగ్జీవన్ రావు జయంతి కార్యక్రమంలో సిబ్బందితో కలిసి పాల్గోన్నారు.

## పసుపు-కుంకుమపై జోక్యం చేసుకోలేం

### ఢిల్లీ హైకోర్టు స్పష్టీకరణ

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో పెంచిన పింఛన్లు, పసుపు - కుంకుమ, అన్నదాతా సుఖీభవ పథకాల అమలుపై దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల సమయంలో ఈ పథకాలు లబ్ధిదారులకు అమలు కాకుండా చూడాలని కోరుతూ జనచైతన్య వేదిక కన్వీనర్ లక్ష్మణరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది విన్పించిన వాదనను ఢిల్లీ ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ విషయంలో జోక్యం చేసుకోబోమని స్పష్టంచేసింది. ఇప్పటికే ఈ పథకాలు అమలులో ఉన్నందున లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు పంపడం ఈసీ కోడ్ పరిధిలోకి రాదని కోర్టు తెలిపింది. అలాగే, ఈ అంశంపై ఢిల్లీ హైకోర్టులో ఎందుకు పిటిషన్ దాఖలు చేయాల్సి వచ్చిందని అడిగింది. ప్రభుత్వ పథకాలు ఇప్పటికే అమలులో ఉన్నప్పుడు దానికి సంబంధించిన విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ప్రతిసారి ఇలాంటి వాటిని కోర్టుల దృష్టికి తీసుకొచ్చి విలువైన సమాయాన్ని ఎందుకు వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది.






# ఉరకలేస్తున్న ఉత్తరం

- గంటా అక్రమాలకు గండిపడాల్సిందే..
- ఉత్తర కొండలు, రైతుబజార్ స్థలాలపై గంటా కన్ను
- అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించండి
- కె.కె.రాజు భారీ బైక్ ర్యాలీ, రోడ్ షో అదుర్స్



విశాఖ సిటీ: విశాఖ ఉత్తర నియోజకవర్గం ఉరకలెత్తింది. రావాలి జగన్.. కావాలి జగన్, నిన్ను నమ్మం బాబు.. బైబై బాబూ.. అంటూ నినాదాలతో హోరెత్తింది. వైఎస్సార్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నియోజకవర్గంలోని 37వ వార్డులో రోడ్ షో నిర్వహించారు. భారీ బైక్ ర్యాలీలు, కోలాటాలు, తప్పెటగుళ్ళు, తీన్‌మార్, డీజే సౌండ్స్ హడావుడితో ఊపుతెచ్చారు. వీధివీధినీ తిరిగి ఇంటింటికీ నవరత్నాలను ప్రచారం చేశారు. ఈ రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి కేకే రాజు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి 108 ఆంబులెన్స్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలా మరుగునపెట్టేశాయో ఓటర్లకు వివరించారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత, కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, వైద్యం అందుతాయని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. భూకబ్జాలు, లంచాలతో నగరాన్ని దోచుకున్న గంటా శ్రీనివాసరావు కన్ను ఇపుడు ఉత్తర నియోజకవర్గంలోని కొండలు, రైతుబజారు స్థలాలపై పడిందన్నారు. భారీగా డబ్బులిచ్చి ఓట్లు కొనేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఎంతిచ్చినా తీసుకోండి.. ఓట్లు మాత్రం సీలింగ్ ఫ్యాన్ గుర్తుపైవేసి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని అభ్యర్థించారు. అన్ని రకాలుగా వ్యవస్థల్ని నాశనం చేసిన టీడీపీ నేతలకు వైసీపీ విజయంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జాతీయరహదారినానుకుని నాని సెల్‌పాయింట్ నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రచారం బర్మాక్యాంపు స్టీల్‌సిటీ పబ్లిక్ స్కూల్, జైభారత్‌నగర్, శ్రీనివాసనగర్, ఏఎస్ఆర్ నగర్, పల్నాటి కానీ, నీలకంఠనగర్, శివలింగపురం, రామకృష్ణనగర్, బాపూజీ నగర్, అంబేద్కర్ ఎస్టేట్, సురేష్‌రాం నగర్, పెదకొత్తూరు, అరుంధతి నగర్, మహాత్మా గాంధీ నగర్, అల్లూరి సీతారామరాజు కాలనీ, ఇందిరానగర్-5,4,3,2 మీదుగా కప్పరాడ జంక్షన్ వరకు రోడ్‌షో కొనసాగింది.



ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పరిశీలకులు కె సత్యనారాయణ రాజు, నియోజకవర్గ వర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకట రావు, బాణాల శ్రీనివాసరావు, చిర్ల సత్యనారాయణ రెడ్డి, కోరిబిల్లి విజయ్, వార్డు అధ్యక్షుడు నాగు, అనూరాధ మరియు స్థానిక వార్డు నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com